నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 30 జులై 2024




## జిల్లాకే తలమానికం
# వైద్యకళాశాల

**మొదటిదశలో రూ.297 కోట్లు నిధులు మంజూరు**

**వంద సీట్లతో వైద్యకళాశాల, 450 పడకలతో ఆసుపత్రి**

**భావితరాలకు ఉపయోగపడేలా ప్రతిష్టాత్మకంగా నిర్మాణం**

**క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ జె.వెంకటమురళి**

బాపట్ల, మేజర్‌న్యూస్: వైద్య కళాశాల నిర్మాణంపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. వైద్య కళాశాల నిర్మాణంపై సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నిజాంపట్నం హార్బర్, వాడరేవు హార్బర్, నిజాంపట్నం సెజ్, చేనేత పార్కు నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.వైద్య కళాశాల ద్వారా బాపట్ల జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు తలమానికగా ఉండేలా రూ.505 కోట్ల నిధులతో వైద్య కళాశాల మంజూరు అయ్యిందన్నారు. నాబార్డ్ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో నిర్మించేలా ఆమోదముద్ర లభించిందన్నారు. మొదటి దశలో రూ.297 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. అందులో నాబార్డు నుంచి రూ.252 కోట్లు నిధులు మంజూరు కాగా, రూ.45 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. 100 సీట్లతో వైద్య కళాశాల, 450 పడకలతో ఆసుపత్రి నిర్మించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. 51 ఎకరాలు వైద్య కళాశాలకు భూమి కేటాయించగా, నిర్మాణ పనులు15 ఎకరాలలో జరుగుతున్నాయన్నారు. మెగా ఇంజనీరింగ్ వర్క్స్ ఏజెన్సీ ద్వారా నిర్మాణ పనులు జరుగుతుండగా 15% పనులు జరిగాయన్నారు. ప్రస్తుతం రూ.70 కోట్ల విలువైన నిర్మాణ పనులు జరిగాయని, రూ.20 కోట్ల వరకు బిల్లులు చెల్లింపులు జరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పనులు జరుగుతున్నాయి భావితరాలకు ఉపయోగపడేలా వైద్య కళాశాల, వైద్య ఆసుపత్రి నిర్మిస్తున్న విషయాలను ఆయన గుర్తుచేశారు. సమగ్ర నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఈ సమావేశంలో ఏపీఎంఐడిసి ఈఇ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ శేషు కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## ఇకపై రాజముద్రతో
# పాసుపుస్తకం

**పాసు పుస్తకాల పునరుద్ధరణపై మంత్రి గొట్టిపాటి హర్షం**



అద్దంకి, మేజర్‌న్యూస్: రాజముద్రతో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందచేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంపై విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి పట్టాదారు పాసుపుస్తకంపై రాజముద్ర వేసి ఇస్తామని చెప్పిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. దేశంలో ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి పట్టాదారు పాసుపుస్తకాలపై తన బొమ్మను ముద్రించుకున్నారని తెలిపారు. ఇది జగన్‌రెడ్డి ప్రచార పిచ్చికి పరాకాష్ట అని పేర్కొన్నారు. ఇందుకోసం15 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. పొలాల సరిహద్దు రాళ్లపై కూడా తన బొమ్మను ముద్రించి జగన్‌రెడ్డి రూ.700 కోట్ల ప్రజాధనం వృథా చేశారని, ఈ సొమ్మును సరిగ్గా వినియోగించుకుని ఉంటే రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేదని వివరించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పాటైన ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, గతంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను పోల్చి చూస్తే ప్రజాస్వామ్యానికి, నియంతృత్వానికి మధ్య ఉన్న తేడా స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలియజేశారు.

## జాతీయ ఆహార భద్రతకు తీసుకుంటున్న చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ ఆహార భద్రతకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు. దేశంలో జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రజా పంపిణీ పథకం కింద 2011 పాత జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకోవడం వలన గుర్తింపబడిన లభిదారులు పథకంలో తగ్గడం, కొత్త జనాభా లెక్కల అందుబాటుకు ముందే తరుగుదల నివారణ చర్యలు, ఆహార భద్రతకు ప్రభుత్వ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల, ఆహార మరి ప్రజా పంపిణీ శాఖ సహాయక మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బంభానియ వివరణ ఇచ్చారు. దేశంలోని 75 శాతం వరకు గ్రామీణ జనాభాకు 50 శాతం వరకు పట్టణ జనాభాకు అధిక సబ్సిడీపై ఆహారధాన్యాల సరఫరాను జాతీయ ఆహార భద్రతా చట్టం (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ ఆక్ట్) ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మొత్తం జనాభాలో 2/3 మందికి కలుగజేస్తుందని, అనగా 2011 జనాభా లెక్కల ప్రకారం 81.35 కోట్ల మంది లబ్దిదారులు వున్నారని, అందులో 80.54 మందిని మాత్రమే రాష్ట్రాలు గుర్తించాయని, ఇంకా 0.81 కోట్ల మందిని గుర్తించే దానికి ఈ పథకం కింద వీలున్నదని తెలిపారు. ఈ పథకం కిందకు అర్హతగల లబ్దిదారులను నిర్ణయించిన పరిమితికి లోబడి ఎప్పటికప్పుడు గుర్తించేదానికి రాష్ట్రాలకు సలహాలు ఇవ్వబడ్డాయని తెలిపారు. లబ్దిదారులు గుర్తింపుపై ఏదేని పునః పరిశీలన చేయడమనేది తదుపరి జనాభా లెక్కల ప్రకటనపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. కోవిడ్ సంక్షోభ సమయంలో ప్రజలు ఆహార భద్రతకు ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాన్ అన్న యోజన పథకం ప్రారంభించబడి ఆహార ధాన్యాలు అందజేసిందని, దీనికి అదనంగా ఒక్కో వ్యక్తికి నెలకు 5 కేజీలు ఆహార ధాన్యాలు ప్రజా పంపిణీ పథకం కింద గుర్తింపబడిన లభిదారులకు సంవత్సరానికి రెండు లక్షల కోట్ల వ్యయంతో ఉచితంగా కేంద్రం అందజేయుచున్నదని కేంద్రమంత్రి తెలియజేశారు.



## వ్యవసాయ రంగ ద్రోహి మోడి

**బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అన్యాయంపై నిరసన, బడ్జెట్ ప్రతుల దగ్ధం చేసిన నేతలు**



2 లో...

## ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: ఎస్పీ తుషార్ డూడి

## కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన కారుమూరి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి కోరిక నేటి కూటమి ప్రభుత్వం లో నెరవేరింది. అధికారంలో ఉన్న ప్రభుత్వం వారి కుటుంబ సభ్యుల పేర్లు పెట్టుకునే సంస్కృతి నుండి దేశం కోసం ప్రాణం పెట్టిన స్వతంత్ర సమరయోధుల పేర్లు పెట్టాలని అందులో ముఖ్యంగా ఆకలి అని వచ్చిన ప్రతి ఒక్కరికి అన్నం పెట్టిన ఆంధ్రుల అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరు(జగనన్న గోరుముద్ద-డొక్కా సీతమ్మ మధ్యాహ్న పడి భోజనం), మిసైల్ మాన్ అబ్దుల్ కలాం పేరు(జగనన్న ఆణిముత్యాలు-అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం), సర్వేపల్లి రాధాకృష్ణ పేరు (జగనన్న విద్యా కానుక-సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర) ప్రభుత్వ పథకాలకు పెట్టేలా చేసిన పవన్ కళ్యాణ్ కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబునాయుడికి కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ యువ నాయకుడు కరుమూరి అంజినేష్ నాయుడు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో అన్ని పథకాలకు ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకున్నారని ఆ దుశంప్రదాయానికి మంగళం పాడి విద్యార్థులలో స్ఫూర్తిని కరిగించే వారి పేర్లతో పథకాలు అమలు మంచి పరిణామం అని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మోపిదేవి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఆదివారం జరిగిన నగరం మండలం గట్టు వారి పాలెం గ్రామానికి చెందిన 18 మంది దైవదర్శనంకు ట్రాక్టర్లో ప్రయాణిస్తుండగా ధమ్మన్న వారి పాలెం గ్రామ శివారు లోకి వచ్చి ట్రాక్టర్ మలుపు తిరిగే తరుణంలో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడడంతో ట్రాక్టర్లో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు గట్టు కోటేశ్వరరావు (56), గడ్డం శివ నాగులు (55), గడ్డం లక్ష్మి (43), అక్కడికక్కడే మృతి చెందారు. ఈ క్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రామారావు సోమవారం గట్టు వారి పాలెం గ్రామాన్ని సందర్శించి మృతుల కుటుంబాల వారిని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రగాఢ సంతాపం తెలిపారు. మరియు ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు సహాయం అందించారు. ఆయన వెంట సోదరుడు మోపిదేవి హరినాథ్ బాబు, నాయకులు మరక శ్రీనివాసరావు, గ్రామ గ్రామ ఉప సర్పంచ్ ఎం మార్కండేయులు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, కన్నా శ్రీనివాసరావు, నాయుడు వెంకటేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## రైతులకు సకాలంలో సాగునీరు విడుదల



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తీర ప్రాంత రైతులు ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే నీటిని సకాలంలో పంటలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ రైతులకు సూచించారు. సోమవారం ప్రజ్ఞ పంచాయతీ చెక్క వారి పాలెం గ్రామంలో నిర్మించి ఉన్న పునర నిర్మాణ ఎత్తిపోతల పథకం ద్వారా ఆయన నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖరీఫ్ పంటకి రైతులకు విత్తనాలు సాగునీటిని సకాలంలో అందిస్తున్నారని రైతులందరూ పంటలు బాగా పండించి అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ప్రెసిడెంట్ మిర్యల ఏడుకొండలు, సభ్యులు, టిడిపి జనసేన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బహుముఖ సాహితీ శిఖరం సినారే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ్ అవార్డు పొందిన విశ్వనాథ సత్య నారాయణ తరువాత రెండవ జ్ఞానపీఠ్ అవార్డ్ పొంది తెలుగు భాష గొప్పతనాన్ని మరోసారి ప్రజ్వలింపజేసిన కవిసార్వభౌముడు డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి అని ప్రజాకవి వైద్యవిద్వాన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ అన్నారు. బాపట్ల జమేదార్ పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జూలై 29 వ తేదీన జరిగిన సి నారాయణరెడ్డి 93 వ జయంతి సభకు ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. నారాయణ రెడ్డి రచించిన విశ్వంభర కావ్యానికి 1988లో జ్ఞానపీఠ్ అవార్డు ప్రధానం చేయబడిందన్నారు. వారు పద్మశ్రీ ,పద్మభూషణ్, కళా ప్రపూర్ణ వంటి పురస్కారాలతో సత్కరింపబడ్డారని తెలియజేశారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ నారాయణరెడ్డి 1997లో



రాజ్యసభ సభ్యునిగా ఆదర్శవంతంగా పదవీ బాధ్యతలు నిర్వహించారన్నారు. వారు తొలిసారిగా గులేబకావళి కథ చిత్రానికి పాటలు రచించారని అన్నారు . వారు దాదాపు 800ల చిత్రాలకు 3500 ల పైచిలుకు పాటలు రచించారని తెలియచేశారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ నారాయణ రెడ్డి చరణ కింకణులు ఘల్లుఘల్లుమన, శివరంజని నవరాగిణి మల్లియలారా మాలికలారా, నా దేశం భగవద్గీత, అనుబంధం ఆత్మీయత, అణువూ అణువున వెలసిన దేవా, మాయదారి చిన్నోడు, అన్నయ్య కలలే పండెను, అయ్యయ్యో బ్రహ్మయ్య వంటి నవరసభరిత పాటలు రచించి తెలుగు సినిమా సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పచు కొన్నారని ప్రశంసించారు. ఈ సభలో మర్రి మాల్యాద్రి రావు, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు, మస్తాన్ రెడ్డి, కీర్తి వెంకయ్య తదితరులు నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## వాలంటరీ ఎంట్రీ కొరకు జిల్లా కలెక్టర్ కు అర్జీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటరీలు ఉద్యోగాల భద్రత, పెండింగ్లో ఉన్న వేతనములు విడుదల చేయాలి.రాజీనామా చేసిన వారిని తిరిగి కొనసాగించాలి అని ప్రజా సమస్య పరిష్కార వేదిక నందు కలెక్టర్ కు అర్జీ సమర్పించారు సిపిఐ పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి జెల్లి భాగ్య శ్రీధర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్ అసోసియేషన్ బాపట్ల జిల్లా కన్వీనర్ షేక్ ఖాదర్ హుస్సేన్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైతే కూటమి ప్రభుత్వం వాలంటరీలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని వాలంటీర్లకి 10,000 జీతం అలాగే ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్నటు వంటి గడిచిన రెండు మూడు నెలల నుంచి జీతభత్యాలు నిలిచిపోయాయని తక్షణమే విధులు నిర్వహిస్తున్న వాలం టీర్లకి వారి జీతాన్ని తక్షణమే ఇవ్వాలని ఎలక్షన్ల సమ



యం లో లక్ష పైచిలుకు వాలంటరీలు రాజీనామాలు చేశారు. అట్టి రాజీనామాల్ని బలవంతపు రాజీనామాలుగా పరిగణలో కి తీసుకొని తక్షణమే వారిని విధుల్లోకి తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

## సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మీకోసం (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల యొక్క ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదిదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరిం చాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహా లు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 58 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్నారు.



అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినికి మెరిట్ స్కాలర్షిప్ అందించిన మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డు ఎకో హౌస్ నందు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థిని ప్రవాస భారతీయురాలు ముత్తవరపు హిమబిందు ఆర్థిక సౌజన్యంతో భీమవరం లోని శ్రీ విష్ణు మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ చదువుచున్న ఎస్ ఎన్ భవాని అనే ప్రతిభావంతురాలైన విద్యార్థినికి మెరిట్ స్కాలర్ షిప్ గా 45,000 రూపాయల చెక్ ను విద్యార్థిని తండ్రి గిరిధర్ కు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బాపట్ల చైర్మన్ డాక్టర్ బి శరత్ బోస్ చేతుల మీదుగా అందచేయడం ఎంతో అభినందనీయం అని బాపట్ల మానవత అధ్యక్షులు డాక్టర్ చిలుకూరి వెంకట సత్యన్నారాయణ అన్నారు.ఈ విద్యార్థినికి ఇప్పటి వరకు



దాత ముత్తవరపు హిమబిందు 1,10 ,000 రూపాయలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మానవత చైర్మన్ పావులూరి రమేష్ , మానవత బాపట్ల డైరెక్టర్ వంకాయలపాటి హరిబాబు, ఉపాధ్యక్షులు కోలా సుబ్బారావు , తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అర్జీ

బాపట్ల, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గతంలో ఉన్న కలెక్టర్ కు అర్జీ అందించాము ఎన్నికల సమయంలో కోడ్ ఉండటం వలన విగ్రహాన్ని ఏర్పాటు చేయలేకపోయారు కావున ఆ మహనీయుల విగ్రహానికి మీ ద్వారా ఏర్పాటు చేసుకుని బాపట్ల జిల్లా ప్రజలు ఎప్పుడూ కలెక్టరేట్ కి వచ్చిన ఆ మహనీయుల విగ్రహాన్ని సందర్శిం చుకుంటారని అలాగే నీ పేరు కూడా ఉంటుందని భావిత రాలకు ఒక స్ఫూర్తిదాయకంగ ఉంటుందని ఆశిస్తూ అంబేద్కర్ విగ్రహా న్ని ఏర్పాటు చేసుకునేందుకు మాకు అనుమ తులు మం జూరు చేయాలని కోరారు. అంటరానితన నిర్మూ లన పోరా ట



సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి చార్వాక. వారి వెంట జీ వందనం, జి కుమార్, టి అమ్మేశ్వ రరావు, కాగిత కోటేశ్వరరావు, గుదే రాజారావు, ఆనంద్ తదితరులు ఉన్నారు.

## పరిసరాలు పరిశుభ్రం

### -ఎంపీడీవో దేవసేన కుమారి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం పర్యావరణ కాపాడుకుందాం ఎంపీడీవో దేవసేన కుమారి తెలియజేశారు. పారిశుధ్యం వారోత్సవాలలో భాగంగా సోమవారం బావాజీ పాలెం పంచాయితీ లో విద్యార్థినీ విద్యార్థులతో ప్రకార్డుల తో ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మన ఇంట బయట ఉన్నటువంటి చెత్తను శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తే అంటూ రోగాలు రావని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా పురవీ ధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ నాజీర్ అహ్మద్, కార్యదర్శి ఆలూరి ప్రసాదరావు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం అంగన్వాడి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించాలి



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ప్రొటోకాల్ పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి శ్రీకృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించి మాట్లాడుతూ కొందరు అధికారులు మండల సమావేశానికి రాకపోవటంతో ఆయన తీవ్రంగా స్పందిస్తూ ఇలాంటి అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఇన్చార్జి ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి రాధారమణ, ఎంపీటీసీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేటపాలెంలో మందుబాబుల వీరంగం

**వివాదాన్ని అడ్డుకున్న విశాలాంధ్ర విలేకరిపై దాడి**
**చీరాల ఏరియా వైద్యశాలకు తరలింపు**



చీరాల, మేజర్‌న్యూస్: పెట్రోల్ బొంకులో పెట్రోలు కొట్టించుకుంటున్న వేటపాలెం విశాలాంధ్ర విలేఖరి పై అదే బంకు వద్ద మద్యం మత్తులో పెట్రోల్ కొట్టించుకునేందుకు వచ్చిన ముగ్గురు యువకులు వీరంగం సృష్టించి ముగ్గురు యువకులపై ముక్కుమ్మడిగా దాడికి తెగబడిన సంఘటన వేటపాలెం మండలం బైపాస్ సమీపంలోనీ పెట్రోల్ బంకు వద్ద సోమవారం రాత్రి జరిగింది. అందిన వివరాల మేరకు వేటపాలెం బైపాస్ పక్కన గల పూర్ణ పెట్రోల్ బంకులో పెట్రోల్ కొట్టించుకు నేందుకు చీరాలకు చెందిన గుమ్మడి చైతన్యకుమార్, వేట పాలెం కు చెందిన గుడిమోటి అశోక్, మరో ఇద్దరు యువకులతో కలసి వెళ్లి పెట్రోల్ కొట్టించుకొని ఫోన్ పే ద్వారా రుసుము చెల్లిస్తున్న క్రమంలో అక్కడకు వచ్చిన కటారిపాలెంకు చెందిన ముగ్గురు యువకులు ఎంత సేపు పెట్రోల్ కొట్టించుకుంటర్రా అంటు దుర్భాషల డుతూ మేము కటారిపాలెం వాళ్ళంరా ఐదు నిమి షాలు ఇక్కడే వుండంఢ్ర మీ అంతు చూస్తా మంటూ బెదిరిస్తూ దుర్భాషలడుతు తమ ఊరి వారికి ఫోన్ చేసి షుమారుగా ఇరవై మంది యువకులను రప్పించి దాడులకు పాల్పడ్డారు. ఈదాడులలో విలేఖరికి సైతం ముగాదెబ్బలు తగి లాయి.చైతన్యకుమార్‌కి తీవ్రగాయాలయ్యాయి.

**కటారిపాలెం తీరు అంతే....**

వేటపాలెం మండలంలో కటారిపాలెం పంచా యతీ వాసుల తీరు ఎప్పుడు వివాదాస్పదమే.. వీరు ఎప్పుడు వివాదాలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా ఉంటారు గతంలో సైతం వాడరేవు ఊరిపైకి కర్రలతో దాడికి వెళ్లి గందరగోళం చేశారు. రామా పురం ఊరిపైకి కర్రలతో దాడులకు పాల్పడ్డారు. ఇప్పుడు పెట్రోల్ కొట్టించుకునేం దుకు వచ్చిన అమాయకులపై దాడికి పాల్పడ్డారు. ఇప్పటికైనా వీరి ఆగడాలు పోలీసు అధికారులు చిత్తశుద్ధితో అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## దివ్యాంగునికి శ్రవణ యంత్రాన్ని అందజేసిన జేసి గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన మీకోసంకు వచ్చి దివ్యాంగుల సమస్యల పట్ల జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ వెంటనే స్పందించారు. బాధితులకు భరోసా ఇచ్చారు. ఒంగోలు పట్టణానికి చెందిన లక్కవరపు భాస్కర్ తండ్రి బ్రహ్మానందం అను దివ్యాంగుడు (15) పుట్టుకతో వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. ఈ సమస్య దైనందిన జీవితానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తుందని గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణకి విన్నవించుకున్నారు. అదేవిధంగా కురిచేడు మండలం నాయుడుపాలెం చెందిన మొగిలి కొండల కుమారుడు మునీంద్ర, తనకు వీల్ చైర్ ఇప్పించాల్సిందిగా గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ వారు దరఖాస్తుదారులకు వెంటనే న్యాయం చేయాల్సిందిగా దివ్యంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చనని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు భాస్కర్ అనే బాలునకు శ్రవణ యంత్రమును సమకూర్చారు. ఈ శ్రవణ యంత్రమును గౌరవ జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, వారి చేతుల మీదుగా గ్రీవెన్స్ హాల్లో బాలునికి అందజేశారు. మొగిలి మహేంద్రకు మహేంద్రకు త్వరలో వీల్ చైర్ ఏర్పాటు చేయనున్నట్లు దివ్యాంగుల సంక్షేమ శాఖఅసిస్టెంట్ డైరెక్టర్ అర్చన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ఉచితంగా పశుగ్రాస విత్తనాల పంపిణీ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : పాడి రైతులకు ఉచితంగా పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా పశు సంవర్ధక అధికారిణి డాక్టర్ కె. బేబీ రాణి తెలిపారు. సోమవారం నాడు నాగులప్పలపాడు మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రంలో ఉచితంగా రైతులకు పశు గ్రాస విత్తనాలు 100 శాతం అందించారు. ఒక్కొక్క రైతుకు మూడు కేజీలు చొప్పున పంపిణీ చేశారు ఈ గడ్డి విత్తనాల మేత పశువులకు ఎంతో శ్రేష్టమని రైతులకు లాభదాయకంగా పంట దిగుబడి ఇస్తుందన్నారు. అలాగే 75 శాతం సబ్సిడీ మీద పిసి-6 అనే గడ్డి రకం విత్తనాలు కూడ అన్ని పశు వైద్య కేంద్రాలు వద్ద ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు అభివృద్ధి కోసం గోకులం షడ్లు నిర్మాణానికి సబ్సిడీ మీద అందిస్తుందని రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడి, ఎస్. నాగభూషణరావు, డాక్టర్లు, పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలి

### కమీషనర్ చక్రవర్తి

బాపట్ల జిల్లా చీరాల, మేజర్‌న్యూస్: వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పారిశుద్ధ్యం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని చీరాల మున్సిపల్ కమీషనర్ చక్రవర్తి అన్నారు.చీరాల పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు సోమవారం మున్సిపల్ కమీషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ..చీరాల పట్టణంలోని నల్లగాంధీ బొమ్మ నుండి కుందేరు వరకు చిన్నరథం సెంటర్ నుండి ఓడరేవు రోడ్డు,కోర్ట్ రోడ్డు కుందేరు వరకు పారిశుద్ధ్య పనులు పరిశీలించామన్నారు.డ్రైనేజీ లయందు నిల్వ ఉన్న సిల్టును, చెత్తను,వర్కర్ల ద్వారా శుభ్రం చేయించడం జరిగిందన్నారు.రోడ్లపై నిలిచిఉన్న వర్షపు నీటిని పారిశుద్ధ్య వర్కర్ల చేత ఎప్పటికప్పుడు శుభ్రపరచవలసిందిగా పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

వర్షపు మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్, యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టవలసిందిగా,దోమల నివారణకై ఫాగింగ్ చేయవలసిందిగా పారిశుద్ధ్య సిబ్బందికి తెలియజేసారు. పట్టణంలోని నీటి కుళాయి కనెక్షన్లకు సంబంధించి నీటిని ఇంటి యజమా నులు వృధా చేయుచున్నారని వృథా చేయకుండా వెంటనే యజమాను లకు నోటీసులు జారీ చేయవలసిందిగా వార్డ్ ఎనిమిటి సెక్రెటరీలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్,వార్డ్ శానిటేషన్ సెక్రెటరీ లు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,పారిశుద్ధ్య మేస్రి లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ‘డొక్కా సీతమ్మ’ అన్నదానానికి కంది రవిశంకర్ రూ.25వేలు విరాళం

### – ఒంగోలులో 12వ రోజు అన్నదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడా బాల నాగేంద్రం ఒంగోలులో నడపబడుతున్న డొక్క సీతమ్మ నిత్య అన్నదాన కార్యక్రమానికి రవి ప్రియ మాల్ అధినేత కంది రవి శంకర్ రూ 25 వేలు విరాళం అందజేశారు. సోమవారంతో అన్నదాన కార్యక్రమం 12వ రోజుకు చేరింది. టిడిపి నాయకులు తాతా ప్రసాద్ హాజరైన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలకు ఆహార పదార్థాలు వడించారు. డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ ఆలోచనకు అనుగుణంగా డొక్క సీతమ్మ అన్నదాన కార్యక్రమానికి చుట్టినట్లు జడా తెలియజేశారు. పేదలకు ఆకలి తీర్చే డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించడం గొప్ప విషయం అన్నారు. రూ 25 వేలు విరాళం అందించిన కంది రవి శంకర్‌కు జడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, గొల్ల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడిని సన్మానించిన ఉపాధ్యాయులు





పొదిలి మేజర్‌న్యూస్: పట్టణం లోని పాతూరు గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో శిక్ష సత్పాహ ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం సమా జాన్ని పాఠశాలలో భాగస్వా మ్యం చేయుట గురించి విద్యార్థిని విద్యార్థుల అందరికీ సామూహిక భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేశారు. విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యాసించారు తరువాత శాలువాతో పాఠశాల హెడ్మాస్టర్ ఎన్ వి ఎస్.కుమార్, పాఠశాల అధ్యాపక బృందం వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మాజీ సర్పంచ్ షేక్ జిలాని, కోటి తదితరులు పాల్గొన్నారు.

## సి.నాగులవరంలో శిక్షాసప్తాహ్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమగ్రశిక్ష జిల్లావిద్యాశాఖ అదేశాలమేరకు కేంద్ర ప్రభుత్వం విద్యావారంగా ప్రకటి ంచిన శిక్షాసప్తాహ్ కార్యక్రమం సందర్భంగా సోమవారం మండలంలోని సి.నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంచాయతీ టిడిపి అధ్యక్షుడు పసుపులేటి గురుకృష్ణ మండల టీడీపీ నాయకులు శ్రీనివాసవర్మరాజు సూచనలతో విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు అందజేసిన అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి విద్యాభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు వినియోగించుకుని కష్టపడి బాగాచదువుకుని ఉన్నతస్థాయిలో అన్నిరంగాల్లో రాణించాలని పాఠశాలకు మంచిపేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఒలింపిక్స్‌లో క్రీడాకారులు సత్తా చాటాలి

### ప్రకాశం భవన్‌లో సెల్ఫీ పాయింట్‌ను ఆవిష్కరించిన జేసి గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: పారిస్ వేదికగా జరుగుచున్న ఒలింపిక్స్‌లో మెరుగైన ప్రతిభ కనపరచాలని రాష్ట్రం నుంచి పాల్గొంటున్న క్రీడాకారులకు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి సోమవారం ప్రకాశం భవనంలో సెల్ఫీ పాయింట్‌ను ఆయన ఆవిష్కరించి అంతర్జా తీయ స్థాయిలో జరుగుతున్న ఈ క్రీడలలో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం పొందిన రాష్ట్ర క్రీడాకారులు పి.వి. సింధు, ఆర్. సాత్విక్ సాయిరాజు, వై.జ్యోతి, డి. జ్యోతికశ్రీ, బి.ధీరజ్ లకు అభినందనలు తెలిపారు. ప్రజలందరూ మన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ అండగా నిలవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజరాజేశ్వరి, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఐదు అర్జీలు

రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల వారు కృషి చేస్తున్నారనిరేపల్లె ఆర్డీఓ హేలా షారోన్ అన్నారు.డివిజనల్ కార్యాలయం నందు సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రెవెన్యూ డివిజన్ అధికారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగినది . ఈ వేదికకు మొత్తం ఐదు అర్జీలు వచ్చాయని ఆర్డీవో తెలిపారు . నగరం మండలం సజ్జవారిపాలెం చెక్ పోస్ట్ దగ్గర పంట కాలవ ఆక్రమణకు గురికాబడింది అని సదరు ఆక్రమణలు తొలగించి పంట పొలాలకు సాగునీరు అందించవలసిందిగా రైతులు ఒక అర్జీ ఇచ్చారని, రేపల్లె మండలం అరవ పల్లి గ్రామం నుండి బోగాతి బసవరాజు తన పొలమును సర్వే చేసి హద్దులు చూపించవలసిందిగా కోరుతూ దరఖాస్తు అందజేసినట్లు ఆర్డిఓ తెలిపారు. రేపల్లె మండలం నల్లూరు నార్త్ గ్రామం నందు మోటూరు రంగనాయకమ్మ అను వృద్ధురాలు తన కు, మనమళ్లకు పొలం తాలూకు సమస్యను పరిష్కరించి అడంగల్ పట్టాదారు పాస్ పుస్తకాలు ఆన్లైన్ చేసి తగు న్యాయం చేయవలసిందిగా దరఖాస్తు అందజేసినట్లు ఆర్డీవో తెలిపారు . రేపల్లె మున్సిపాలిటీ నందు దామెర్ల శ్రీనివాసరావు అను వారు తన ఇంటి స్థలం నందు జరుగుతున్న అక్రమ నిర్మాణాల ను నిలిపివేయాలని కోరుతూ ఒక అర్జీ. నిజాంపట్నం మండలం పల్లపట్ల గ్రామం నందు పాముల సతీష్ కుమార్ అనువారు తనకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఇచ్చిన స్థలం నందు కొబ్బరి మొక్కలు, మామిడి మొక్కలు, పెట్టుకొని సాగు చేసు కొనుచున్నానని వాటిని ప్రక్క రైతులు తీసివేయటం జరిగినదని తన సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ మొత్తం ఐదు అర్జీలు వచ్చాయని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి హేలా షారోన్ తెలిపారు. అర్జీలను సత్వరం ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పరిశీలించి తక్షణం విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని, అధికారులకు ఆర్డిఓ ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్స్ కార్యాలయ స్థలము కొరకు అర్జీ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్, బాపట్ల టౌన్ కార్యాలయం కొరకు జమ్ములపాలెం ఫ్లైఓవర్ క్రింద ఒక కానాను సంఘ కార్యక్రమాలు నిర్వహించుట కొరకు కేటాయించవలసినదిగా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా అంగీకరించారు. వినతి పత్రం అందజేసిన వారు సీనియర్ సిటిజన్స్ బాపట్ల జిల్లా అధ్యక్షులు గండూరి వీరబ్రహ్మం, బాపట్ల టౌన్ అధ్యక్షులు కాగిత శ్రీహరి రావు, బొలగాని వెంకటేశ్వర్లు, పీ సి సాయిబాబు, డాక్టర్ దేవవరం, మామిడాల రామాంజనేయులు, కామరాజు కాళిదాసు, ఎన్ ఎస్ గుప్తా ఉన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి: ఎస్సై నరసింహారావు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్సై నరసింహ రావు ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సైబర్ నేరాలు అధికమయ్యాయని ప్రజలు మోసపోతున్నారని అన్నారు. ఓటిపి మోసాలతో పాటు, మీరు బంపర్ డ్రా గెలుచుకున్నారని, బహుమతులు గెలుచుకున్నారని కోన్ బనేగా కరోడ్పతి లో 25 లక్షలు గెలుచుకున్నారని వాట్సాప్‌లో వస్తున్న మెసేజ్లను చూసి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవల పెట్టుబడుల పేరుతో ప్రముఖ కంపెనీల పేర్లను అడ్డం పెట్టుకొని మోసం చేస్తున్నారని టెలిగ్రామ్ చానల్స్‌లో పెట్టుబడి పెడితే పెట్టిన పెట్టుబడి కన్నా అధిక మొత్తంలో లాభాలు పొందవచ్చని ఆశ చూపిస్తూ వారిని మోసం ఇస్తున్నారని హెచ్చరించారు. అలానే అపరిచిత యాప్ లింక్‌లు, ఆధార్ అప్డేట్ వంటి మోసాలు జరుగుతున్నాయన్నారు. కాబట్టి ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. అలానే ఉద్యోగాలు ఇప్పిస్తామని జరుగుతున్న మోసాలను దృష్టిలో ఉంచుకొని ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు సమస్ఫూర్తిగా వ్యవహరించాలని ఎస్ఐ నరసింహ రావు ప్రజలకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. 24 గంటల్లోపు ఫిర్యాదు చేస్తే మీరు పోగొట్టుకున్న నగదును కోల్పోకుండా ఆన్లైన్లో నిలుపుదల చేసి తిరిగి నగదు వచ్చేలా చర్యలు తీసుకుంటారని వెల్లడించారు.



# మోటుపల్లి చారిత్రక సంపదను కాపాడాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: మోటుపల్లి చారిత్రక సంపదను పరిరక్షించి, దాని అభివృద్ధికి చర్యలు చేపట్టవలసిందిగా కోరుతూ సోమవారం మోటుపల్లి హెరిటేజ్ సొసైటీ వారు జిల్లా కలెక్టర్ వెంకట మురళీ కి వినతి పత్రం అందజేశారు. మోటుపల్లి ఆలయాలు, శాసనాలు శిథిలావస్థలో ఉన్నాయని, వీటిని భద్రపరిచి, భావి తరాలకు అందించాలని వారు కోరారు. మోటుపల్లి ని పెద్ద పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి, దాని ఘనతను చాటాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. మోటుపల్లి క్రీస్తు పూర్వం కాలం నుండి కూడా ప్రముఖ అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంగా, ఓడరేవుగా విరాజిల్లిందని వారు వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో హెరిటేజ్ సొసైటీ తరుపున ఆర్ దశరథరామిరెడ్డి,ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, వేటపాలెం డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు, పందిళ్లపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి వి శ్రీమన్నారాయణ ఉన్నారు.



# విద్యార్థులకు రుచికరమైన భోజనం ఏర్పాటు

పామూరు, మేజర్‌న్యూస్: శుభ దిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ హాజీ గౌస్ ఉర్దూ పాఠశాల విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర, రాష్ట్ర ఆదేశాల మేరకు పట్టణంలోని ఇరువూరు రోడ్డులో ఉన్న ఉర్దూ పాఠశాలలో షేక్. హాజీ గౌస్ సోమవారం రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. దాంతో హాజీ గౌస్‌ను ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిన ందించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ప్రధానో పాధ్యా యులు షేక్ ఖాదర్బాషా, టిడిపి నాయకులు ముస్లిం మైనారి టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ గౌస్ బాషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి, షేక్.ఖాజా రంతుల్లా, పత్తు మస్తాన్, ఆర్ఆర్ రఫీ, కోడిగుంపల నాయబ్ రసూల్, హజ రత్, అస్లీమ్, మాచర్ల రహిమాన్, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మోపిదేవి



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గట్టువారిపాలెం గ్రామానికి చెందిన గట్టు శివనాగులు, గట్టు కోటేశ్వరరావు, గడ్డం లక్ష్మి లు యాజలి హైస్కూలు సమీపంలో ట్రాక్టర్ బోల్తాకొట్టి అక్కడికక్కడే ఈ ముగ్గురు మృతి చెంది, మరో 11 మందికి తీవ్రగాయాలవ్వటం తనను తీవ్ర మనస్థాపానికి గురిచేసిందని రాజ్య సభ సభ్యుడు మోపిదేవి వెంకటరమ ణరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. అనంతరం మండలంలోని కొలగానివారిపాలెంలో వైకాపా నాయ కుడు కొలగాని రమణ తండ్రి ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట వైకాపా నాయకులు వాసుదేవ్, హరినాధ్‌బాబు, కొలగాని శ్రీనివాసరావు తదితరులున్నారు.

## హిందీ లెక్చరర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణానికి చెందిన ప్రముఖ రిటైర్డ్ హిందీ లెక్చరర్, సాహిత్య రత్న బిరుదాంకితులు దమ్మాలపాటి వెంకటేశ్వర రావు స్వర్గస్తులు కాగా సోమవారం రోటరీ కల్యాణ మండపంలో వారి పెదకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో జిట్టా శ్రీనివాసరావు, అల్లం గోపి, తెదేపా పట్టణ అధ్యక్షుడు గొల్లప ల్లి శ్రీనివాసరావు, పల్లం సరోజినీ, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మిఠాయిలు పంచిన బీజేపీ నాయకులు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: నూతన విద్యా విధానం కేంద్రం ఆమోదించి నాలుగు సంవత్సరాలు పూర్తయినందున శిక్షా-సప్తహ్ వారం రోజులు కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ హైస్కూల్ నందు చైతన్య మిత్రమండలి సభ్యులు పి. సుదర్శన్, రాజా, నాళం శ్రీనివాసరావు ప్రధానమంత్రి పోషణలో భాగంగా మిడ్ డే మీల్స్ -సోబ్ దిన్ భోజనం కార్యక్రమంలో విద్యార్థులకు స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయిని బి. రాజశ్రీ, ఉపాధ్యాయులు ఆడే బుజ్జి, కత్తి శ్రీనివాసరావు, ఎస్. రవికుమార్, పి. అనిత పాల్గొన్నారు.

## శాకాంబరీ దేవిగా శ్రీయల్లారమ్మ తల్లి



నగరం, మేజర్‌న్యూస్: మండలంలోని ధూళిపూడి శివారు లుక్కావారిపాలెంలో వేంచేసియున్న శ్రీయల్లార మ్మ తల్లికి ఆషాడ మాసం సందర్భంగాలు క్కా మమత-రామకృష్ణలు అమ్మవా రికి కూరగాయలతో శాకాంబరీ దేవిగా అలంకరించారు. పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల రుణాలకు బ్యాంకర్లు సహకరించాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: 2024-25 సంవత్సరానికి గాను కౌలు రైతులకు వారు వేసిన పంటలకు సంబంధించి, అన్ని బ్యాంక్ మేనేజర్లు కౌలు రైతులకు సహకరించాలని మండల వ్యవసాయ ధికారి బి. ప్రసాదరావు తెలిపారు. తాళ్లూరులో ని కెనరా బ్యాంకును సందర్శించి, కౌ లు రైతుల జాబితానువారికి అందించి, మెనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ రైతుల విష యంలో చొరవ తీసుకోవాలని ఎఓ కోరా రు. బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ధర్మ సాయి మాట్లాడుతూ రైతులు వారు సంబం ధిత వివరాలను తీసుకుని వస్తే, బ్యాం కులు నిర్దేశించినూ పంట పరిమితి ప్ర కారం రుణం మంజూరు చేస్తామని తెలి పారు.

## ఉన్నత చదువుతోనే ఉజ్వల భవిష్యత్



పామూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులకు చదివే భవిష్యత్తు అని మీరంతా కష్టపడి చదివి మెరుగైన ఉత్తీర్ణ శాతం సాధించాలని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి అన్నారు. శుబ్ దీన్ భోజన్ కార్యక్రమం మండలంలోని బొట్లగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడుసుమల్లి నాగయ్య నాయుడు, అడుసుమల్లి మాధవీలత సౌజన్యంతో విద్యార్థులకు సోమవారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, బొట్లగూడూరు సర్పంచి ఎర్రగొల్ల బాల, తెలుగు యువత మండల ఉపాధ్యక్షులు రాయవరపు శ్రీకాంత్, కోటపాటి రామ్మోహన్ రావు, అవులూరి మురళి శ్రీనివాసులు, కోట శ్రీనివాసులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మర్రిపూడి ఏపీ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం



## టిడిపి నాయకులు హామీ

మర్రిపూడి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మరిపూడి ఎస్సీ కాలనీలోని ఏపీ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని టిడిపి మండల కన్వీనర్ చెరెడ్డి నరసారెడ్డి,రాష్ట్ర రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటూ హనుమారెడ్డిలు హామీ ఇచ్చారు. సోమవారం మరిపూడి ఏపీ ప్రాథమిక పాఠశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన తిధి భోజనం(శుభ దిన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశనికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముద్ద విజల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనాకు అదనపు గదులకు తమ వంతు కృషి చేయాలని విద్యార్థులకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు,అందుకు టిడిపి కన్వీనర్ నర్సారెడ్డి స్పందిస్తూ తాగునీటి కొరకు కొళాయిని ఏర్పాటు చేస్తానని పాత సొంపుకు నీటి సరఫరా చేసి వాటర్ ట్యాంక్‌కు తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. గొంటు హనుమరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న 94మంది విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు ఉచితంగా పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఎర్రమోతు శ్రీనివాసులు ప్రసంగిస్తూ అదనపు గదులకు ప్రహరి గోడ నిర్మాణానికి తమ వంతులో భాగంగా ప్రభుత్వం నిధులు వెచ్చించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు,అంతకుముందు తిది భోజన కార్యక్రమానికి సహకరించిన ఎస్సీ సెల్ టిడిపి మండల కన్వీనర్ గురిజాల పోలయ్య విద్యుత్తు సిబ్బంది గురిజాల జార్జీలు విద్యార్థులకు తమ సొంత నిధులతో చికెన్‌తో భోజనం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వక్తలు అభినందనలు తెలియజేశారు, ఈకార్యక్రమంలో జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫారమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ టిడిపి సీనియర్ నాయకులు చేరెడ్డి నరసరెడ్డి బీసీ నాయకులు కొనిదెన మోహన్‌రావు పాఠశాల ఉపాధ్యాయుణిలు నంది వర్షనఅమ్మ సిహెచ్.కోటేశ్వరమ్మ, ఏ.సత్యవతి శ్రీనివాసులు, సిఆర్పి జిలాని, అకౌంటెంట్ ఆరిఫ్, టిడిపి ఎస్సీ విభాగం నాయకులు కొండ్రు జాన్, కొండ్రు రూబెన్, గురజాల కాటయ్య, గురిజాల రామయ్య, నేలపాటి నరసయ్య, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశంలో రక్తదానం శిబిరం





కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు మరోసారి రక్తదానంతో ప్రాణదాతలుగా నిలిచారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. కావలి, కందుకూరు ఏరియా వైద్యశాలల ఆధ్వర్యంలో సోమవారం కాంప్ జరిగింది. ప్రకాశం ఎన్‌సిసి,ఎన్ఎస్ఎస్‌లు నేతృత్వం వహించారని ఆయన చెప్పారు. మొత్తం 40 మంది విద్యార్థినీ,విద్యార్థులు నమోదు చేసుకోగా 35 మంది రక్తదానం చేశారని ఎన్ఎస్ఎస్ ఆఫీసరు ఏడుకొండలు వెల్లడించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా వైద్యశాలు, రెడ్ క్రాస్, పోలీసుల అమర దినోత్సవ సందర్భంగా తమ విద్యార్థులు వందల సంఖ్యలో రక్తదానం చేస్తుంటారన్నారు. ఒక వ్యక్తి రక్తదానంతో మరో వ్యక్తికి ప్రాణదాత అవుతారని, విద్యార్థి జీవితంలో ఇదో సార్ధకతగా భావించాలన్నారు. భవిష్యత్‌లో కాలేజీ నిర్వహించే శిబిరంలో వంద మంది కనీసం రక్తదానం చేసేలా ఎన్ఎస్ఎస్,ఎన్‌సిసి నిర్వాహకులు ప్రోత్సహించాలని రామయ్య ఉద్బోధించారు. గతంలో కాలేజీలో నిర్వహించే రక్తదాన శిబిరాలలో ఎక్కువ మంది విద్యార్థుల బ్లడ్ గ్రూప్‌లను రికార్డ్ చేసి, స్థానిక వైద్యశాలల్లో పేషంట్లకు మొత్తం అవసరమైనప్పుడు విద్యార్థుల ఆసక్తి మేరకు రోగులకు రక్తదానం చేయించే కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, ఫస్ట్ ఇయర్ ఓవరాల్ ఇన్చార్జి జి. ప్రసాద్, ప్రభుత్వ వైద్యశాలలకు చెందిన డాక్టర్ ఎం.డి.షావుద్దీన్, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ విజయవాణి లాబ్ టెక్నీషియన్లు రామా రావు, ఐ. రాజ శేఖర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రక్తదాతలైన విద్యార్థులకు డ్రింక్, బిస్కెట్లు వైద్యులు పంపిణీ చేశారు. ప్రశంసా పత్రాలను రామయ్య అందజేసారు.

# త్రిబుల్ ఐటిలో అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలి : సుజన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఐఐఐటి ఒంగోలు కళాశాలలో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న సురేష్, మీరావలి, రంగస్వామి, రాఘవయ్యలు 2017 సంవత్సరంలో కాంట్రాక్ట్ పద్ధతిన ఫ్యాకల్టీ ఉద్యోగంలో చేరి ఉన్నారని, వీరు తప్పుడు నోటిఫికేషన్ ద్వారా వీరు సీనియర్లుగా చలామణి అవుతూ, తప్పుడు ప్రమోషన్లు వీరంతా వీరే తయారు చేసుకుని, నెలకు లక్ష రూపాయల జీతం, కనీసం రెండు సంవత్సరాల పాటు తీసుకున్నారని, ఆ తరువాత వేరే వారు ఫిర్యాదు చేస్తే రాష్ట్రంలో ఉన్న నాలుగు క్యాంపస్లలో (ఇడపలపాడు, శ్రీకాకుళం, నూజివీడు, ఒంగోలు) చాలామంది వీరిలాగా ఉద్యోగం చేస్తుండగా వారిపై ఫిర్యాదులు వచ్చాయని మిగతా మూడు క్యాంపస్లలో వారిని ఉద్యోగాల నుంచి తొలగించారని డైరెక్టర్‌తో సుజన్ మాదిగ అన్నారు. ఒక్క ఒంగోలు క్యాంపస్‌లోనే వీరు లాభింగ్ చేసుకుని ఉద్యోగం చేస్తున్నారని, వీరు ఏదైతే అక్రమంగా అధిక జీతంతో డబ్బులు తీసుకున్నారో వాటిని రికవరీ చేయాలని, యూనివర్సిటీని మోసం చేసిన వారిని ఉద్యోగం నుంచి తొలగించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సుజన్ మాదిగ డైరెక్టర్ భాస్కర్ పటేల్‌కు ఫిర్యాదు చేశారు.

దానిపై స్పందించిన డైరెక్టర్ భాస్కర్ పటేల్ సుజన్ మాదిగతో మాట్లాడుతూ తప్పనిసరిగా వీరిపై విచారణ జరుగుతామని ఒకవేళ ఆ విచారణలో తప్పు అని తెలిస్తే ఉద్యోగులను తొలగిస్తామని హామీ ఇచ్చారు. డైరెక్టర్‌ను కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగతో పాటు, ఒంగోలు నగర అధ్యక్షులు గద్దల విల్సన్ మాదిగ, ఇమ్మానియేల్, కాపు నాయకులు పల్లా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# దారిద్ర్యాన్ని తొలగించే మహామంత్రరాజం కనకధారాస్తోత్రం

## ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: దారిద్ర్యాన్ని తొలగించే మహామంత్రరాజ్యం జగద్గురువులు ఆదిశంకరాచార్యులు రచించిన కనకధారా స్తోత్రమని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఫ్రోబస్‌క్లబ్ వేటపాలెం వారి ఆధ్వర్యంలో వేటపాలెంలోని రోటరీక్లబ్ హాలులో నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో ఆయన కనకధారాస్తవంపై ప్రసంగించారు. జగద్గురువులు ఆదిశంకరాచార్యస్వామి బాలశంకరులుగా ఉన్నప్పుడు పేద బ్రాహ్మణ కుటుంబం దారిద్ర్యాన్ని తొలగించడానికి లక్ష్మీదేవి గురించి చేసిన స్తోత్రమే కనకధారా స్తోత్రమని అన్నారు. అన్ని కష్టాల నుంచి మనుషులను గట్టెక్కించే కనకధారాస్తోత్ర మహామంత్రాన్ని నిత్యం పారాయణ చేసే వారి ఇంట లక్ష్మీదేవి తాండవిస్తుందని అన్నారు. ఆగస్టు 5వ తేదీ నుంచి శ్రావణమాసం వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ నిత్యం కనకధారా స్తోత్రాన్ని పఠించి శుభాలుపొందాలని ఆకాంక్షించారు. ప్రసంగీకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులను ఫ్రోబస్‌క్లబ్ తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్రోబస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గొల్లపూడి సీతారాం, అధ్యక్షులు ఆవుల పున్నయ్య, ఉపాధ్యక్షుడు బుద్ధి సుబ్బరామయ్య, ప్రధాన కార్యదర్శి బీరక సుబ్రహ్మణ్యం, కోశాధికారి బొడ్డు కోటేశ్వరరావు, కొసనం నాగమాంబ, కర్ల సుబ్బారావు, ప్రముఖ సాహితీవేత్తలు వడలి రాధాకృష్ణ, పాలూరి శివప్రసాద్, ప్రముఖ సంగీత విద్వాంసులు భాగి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# తరగతి గదులను తరగని గనులుగా తీర్చిదిద్దుకోవాలి

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలిలోని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో ప్రముఖ మానసిక తత్వవేత్త మందుముల రాధాకృష్ణరావు ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసము,ప్రేరణా తరగతిని నిర్వహించారు. పాలమూరు విశ్వవిద్యాలయం తత్వవేత్త, హైదరాబాద్ ముఖ్యమంత్రి అయిన బూర్గుల రామకృష్ణారావు మనవడైనా మందుముల రాధాకృష్ణారావు సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మానసిక ఒత్తిడిని జయిస్తూ పరీక్షలంటే పండుగలని ప్రణాళికాబద్దంగా చదివితే అమోఘమైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ఉంచిన ఆశయాలు సత్ఫలితాలను ఇవ్వడం లేదని తరగది గదులను తరగని గనులు గా భావించి బద్ధకం,సోమరితనం,అశ్రద్ద లను వదిలిపెట్టాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యం. కె. కుమార్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బోనం శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు,అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పండ్లు, ఫలావు అందించిన టిడిపి నాయకులు వెంకట్రావు





పొదిలి, మేజర్‌న్యూస్: శిక్షసప్తాహ కార్యక్ర మంలో సోమవారం జరిగిన శుభ తిధి భోజనంలో భాగంగా ఎంపీ యూపీ స్కూల్ మల్లవరం విద్యార్థిని విద్యార్థులకు టిడిపి నాయకులు ఎర్రముడి వెంకట్రావు లడ్లు, పలావు, పెరుగు, అరటిపండు, అందించారు.

ఈ సందర్భంగా వారిని జి.రమణారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కాకర్ల శ్రీను, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రభుత్వ పుస్తకాలు అందజేత

అద్దంకి మేజర్‌న్యూస్: ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించే కార్యక్రమం ఈ ఏడాది నుంచి ప్రభుత్వం ప్రారంభించిందని ఎంఈవో డి.గంగాధర్ అన్నారు. మండల విద్యావనరుల కేంద్రం వద్ద పాఠ్య పుస్తకాలను వ్రాత పుస్తకాలను అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల, తిమ్మాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలోని ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా అందించారు. రాష్ట్రప్రభుత్వ సూచనల మేరకు ఇంటర్ విద్యార్థులకు ఈ ఏడాది విన్నూత్నంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠ్యపుస్తకాల భారం తగ్గించేందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్లు ఎంఈవో వెల్లడించారు. ఎంపిక చేసిన పాఠ్యపుస్తకాలను ప్రత్యేక వాహనాల్లో సిఆర్‌పిల ద్వారా ఆయా విద్యాలయాలకు పంపినట్లు చెప్పారు. ఎంఈవో-2 బి.సుధాకరరావు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ,ద్వితీయ సంవత్సరం చదువుతున్న 264మంది విద్యార్థులతో పాటు తిమ్మాయపాలెంలోని 58మంది విద్యార్థులకు వ్రాత, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశామన్నారు. వీరితోపాటు ద్రోణాదల, మార్టూరు, బల్లికురవ, వలపర్లలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రిసోర్సుపర్సన్ ఎం. రమేష్, శంకర్, మెసెంజర్ కృపారావు పాల్గొన్నారు.



# నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.2,44,650లు

## వైభవంగా నారాయణస్వామి గ్రామోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆరాధన, ఆదివారం ఆదాయం రూ.2,44,650లు వచ్చినట్లు అదేవిధంగా నారాయణస్వామి ఆరాధన మహోత్సవం సందర్భంగా గ్రామోత్సవం వైభవంగా నిర్వహించినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజా టికెట్ల విక్రయం ద్వారా రూ.95,540లు, లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా రూ.75,640లు శాశ్వత అన్నదాన పథకానికి రూ.33,211లు, దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి రూ.35,143లు, శాశ్వత పూజలకు రూ.5,116లు వచ్చినట్లు ఇఓ తెలిపారు. అదేవిధంగా నారాయణస్వామి ఆరాధన మహోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహావిష్ణువు శ్రీ నారాయణస్వామి వార్ల గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఈసందర్భంగా ముందుగా దేవస్థానంలో స్వామివార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా వివిధ రకాలపూలతో అలంకరించిన ట్రాక్టర్ మీద పీఠంపై స్వామివార్లను ప్రతిష్ఠించి అనంతరం ఉభయ దాతలచే పూజలునిర్వహించి కొబ్బరికాయలు కొట్టి కర్పూరహారతులు ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.

అనంతరం మిట్టపాలెం కోవిలంపాడు గ్రామాలలో మేళతాళాలు తప్పెట్లు బాణాసంచా పేలుళ్లతో విద్యుత్ వెలుగులతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ గిరిరాజు నరసింహబాబు, ఉభయదాతలు, దేవస్థానం సిబ్బంది, గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

# 'మీకోసం' అర్జీలను సత్వరమే పరిష్కరించండి

## జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుండి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 253 అర్జీలు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ అర్జీలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. మురుగు కాలువలలో పూడికతీత, వరిగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయడం వంటి చిన్న సమస్యలను కూడా ప్రజలు కలెక్టరేట్కు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వీటి పరిష్కార తీరును పరిశీలిస్తూ ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను తరచూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, మాధురి, వరకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# టిడిపిలోకి చినలాటరిపి సర్పంచ్ శివపార్వతి

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరిక



కందుకూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలం చినలాటరిపి పంచాయతీ సర్పంచ్ మొగిలి శివపార్వతి, సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు. ఆమెతోపాటు భర్త మొగిలి లక్ష్మీ నారాయణ, ఉప్పలపల్లి యలమందారెడ్డి కూడా పార్టీలో చేరారు. పంచాయతీలోని పెదలాటరిపి గ్రామానికి చెందిన శివపార్వతి, గత ఎన్నికల్లో వైసిపి మద్దతుతో సర్పంచ్‌గా గెలిచారు. మొదటి నుంచి వైసీపీలో క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. కాగా వీరికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధికి సంబంధించి ఏ విషయమైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధికి చిరునామా అని, చంద్రబాబునాయుడు రాష్ట్రం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం పడుతున్న తపన చూసి వైసీపీ నుంచి అనేకమంది టిడిపిలో చేరేందుకు బయటకు వస్తున్నారని నాగేశ్వరరావు అన్నారు. రాబోయే రోజుల్లో కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టబోతోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టేల యానాదయ్య, పార్టీ నాయకులు ముప్వా మల్లికార్జున, కోఫన్ బాబు, చిట్టేల వెంకటకృష్ణ, మూలే వెంకటేశ్వర్లు, ఎల్లంకి సుబ్బరాములు, కృష్ణ, పొన్నగంటి శ్రీనివాసులు, మాధవ, వెంకటరమణ, కొండయ్య, గుండ్లపల్లి శివ, రవి, సుబ్బారావు, వేణుగోపాల్, కామయ్య, అంకమ రావు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన పథకానికి 'డొక్కా సీతమ్మ' పేరు పెట్టడం హర్షణీయం

## ప్రభుత్వ పథకాలకు మహనీయులు పేరు పెట్టడం శుభ పరిణామం

## టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం కొత్త వరవడికి, భావితరాల సేవలకు నాంది పలికిందని, దాన్లో భాగంగానే అన్నదాతలకు, అన్నదానానికి స్ఫూర్తి ప్రదాత, అపర అన్నపూర్ణ అయిన కీర్తిశేషురాలు డొక్కా సీతమ్మ పేరుని 'మధ్యాహ్నం బడి భోజన పథకానికి' ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నామకరణం చేయటం హర్షించదగ్గ విషయమని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్వాతంత్రం రాక పూర్వం నుంచి డొక్కా సీతమ్మ తూ.గో జిల్లాలో లంకల గన్నవరం అనే గ్రామ కేంద్రంగా అప్పట్లో బాటసారులకు అడిగిందే తడవుగా ఆమె, ఆమె కుటుంబ సభ్యులు వంటలు వండి ఉచితంగా అన్నదానం చేసేవారని, అలానే అక్కడి లంకల్లో వరదలు వచ్చిన సందర్భాల్లో కూడా వంటలు వండి పడవల్లో తీసుకెళ్లి అక్కడ ఉన్న బాధిత ప్రజలకు అన్నదానం చేసేవారని, అలానే బ్రిటిష్ వారుకి కూడా ఆకలి సమయంలో భోజనాలు అందించే వారిని, 'అపర అన్నపూర్ణ'గా ఆమె ప్రపంచవ్యాప్తంగా అన్నదానానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిందన్నారు. అటువంటి ఆమె పేరును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "మధ్యాహ్న బడి భోజన పథకానికి" పెట్టటాన్ని నాతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని గొట్టిపాటి లక్ష్మి తెలియ జేశారు. ప్రజలు బుద్ధి చెప్పినా సరే జగన్‌లో నేటికీ కూడా మార్పు రాలేదని అతను ఈ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ నేతగా పనికిరాడని తేల్చి చెప్పారు.

పాఠశాల స్థాయి నుంచి విద్యార్థిని విద్యార్థులకు సేవా రంగాల్లో ప్రజలకు సేవ చేసిన వ్యక్తుల చరిత్రను తెలుసుకునే ఏర్పాటును, భవిష్యత్తులో ఈ విద్యార్థుల ద్వారా సమాజానికి సేవలందించే ఏర్పాటును ఈనాటి విద్యార్థులకు కల్పించి, ప్రభుత్వ పాఠశాల పథకాలకు స్ఫూర్తి ప్రదాతల పేర్లు నామకరణం చేసిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందని గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

# రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన కరేడు విద్యార్థులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఈ నెల 27, 28 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ జంప్ రోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాలలో జరిగిన అంతర్ జిల్లాల పోటీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన 8వ తరగతి చదువుతున్న తాటిపర్తి ఉపదేష్ అండర్-12 ద్వితీయ స్థానం, 5వ తరగతి చదువుతున్న కొక్కిలిగడ్డ వర్షిత బాలికల విభాగంలో తృతీయ స్థానం సాధించి రజత, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఒగుబోయిన శ్రీనివాసులు తెలిపారు. పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# జిల్లా పోలీస్ 'మీకోసం'కు 81 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్)యస్.వి.శ్రీధర్‌రావు, పోలీస్ అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లాలో పలు ప్రాంతాల నుండి ప్రజలు నేరుగా వచ్చి తమ ఫిర్యాదుదారులను వ్రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. ఫిర్యాదు దారులతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై పోలీస్ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి ఫిర్యాదు దారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, జాబ్ మోసాలు, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి వినయించుకున్నారు. ఈకార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ కిషోర్‌బాబు, ఒంగోలు తాలూకా ఇంచార్జి సిఐ షేక్ ఖాజావలి, ఐసిసిఆర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట శిబిరాలపై ఎస్ఐ శివ బసవరాజు దాడి

మరిపూడి మేజర్ న్యూస్: మండలంలోని ఎస్టి రాజుపాలెం గ్రామ పొలాల్లో సోమవారం పేకాట శిబిరాలపై ఎస్సై శివ బసవరాజు దాడులు.7 మందిని అరెస్ట్ చేసి వీరి వద్ద నుండి పోలీసులు 17,740నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎస్సై శివ బసవరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు బావి భారత పౌరులుగా ఎదగాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్ : విద్యార్థులు భావి భారత పౌలురుగా ఎదిగి సమాజానికి కన్న తల్లిదం డ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురా వాలని టిడిపి నాయకులు బేతపూడి రామారావు దంపతులు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్, మండల ప్రజా పరిషత్ పాఠశాలల్లోని 350 విద్యార్థులకు సోమవారం శుభదినం భోజన కార్యక్రమంలో భాగంగా పులిహోర స్వీట్లు గారెలు బేతపూడి రామారావు మల్లేశ్వరి దంపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసి వారి చదువుకు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం నిర్వహించిన రామారావు దంపతులను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## శిక్షా సప్తాహ్ మిత్ర మండలి సహకారంతో భోజన వసతి ఏర్పాటు

**- మాజీ సర్పంచ్ అఫ్జల్**



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్:శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా ఛందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థుల కు మాజీ సర్పంచ్ అఫ్జల్ ఆయన మిత్ర మండలి సహకారం తో భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరి అధ్యక్షుడు ఖాసీం, మీరా, రజాక్,అన్వర్, తేనె బాష ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులంతా తప్పక గ్రీవెన్స్‌కు హాజరు కావాలి



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌కు మండల అధికారులు అందరూ తప్పక హాజరు కావాలని తాసిల్దార్ మల్లికార్జున నాయుడు సోమవారం నాడు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారు లందరూ సోమవారం నాడు గ్రీవెన్స్ కు పాల్గొన్నట్లయితే సంబంధిత శాఖలకు సంబంధించిన అర్జీలు అక్కడి కక్కడే పరిష్కారం చేసే అవకాశం ఉంటుందని దీనిని గమని ంచి తప్పక హాజరు కావాలని సూచించారు. లేనట్లయితే పై అధికారుల దృష్టికి సంబంధిత అధికారుల వివరాలు తెలియ జేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. అలాగే సోమ వారం నాడు గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీలు మొత్తం కూడా వ్యక్తిగతమైనవిగా ఆయన పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాయిబాబాపై చేసిన అవినీతి ఆరోపణలపై చర్చకు సిద్ధమా!

- ఆగస్టు 3,ఉదయం గం.11 లకు రథం సెంటర్ వద్ద చర్చకు ఏర్పాటు
- నాపై ఆరోపణలు రుజువు చేస్తే దేనికైనా సిద్ధం!
- నిరూపించలేని పక్షంలో నీవు దేనికి సిద్ధమో చెప్పండి అశోకబాబు!



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలోని లంక గ్రామాలలో పేకాట,కోడి పందాలను, మట్కా జూదాలను భట్టిప్రోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆడిస్తూ డబ్బులు సంపాదిస్తున్నాడని సోమవారం కూచిపూడి వైసిపి కార్యాలయంలో వేమూరు వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక బాబు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా సోమవారం భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుల సమక్షంలో సాయిబాబా విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీకి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన అశోక బాబు చీప్ గా మాట్లాడటం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని సాయిబాబా అన్నారు. ప్రతిసారి ఏదో ఒక వంక చూపి కొల్లూరు,భట్టిప్రోలు తదితర మండలాలలోని తెలుగుదేశం పార్టీ నాయకులను కించపరిచి మాట్లాడటం అశోకబాబు వక్ర బుద్ధికి నిదర్శనం అని సాయిబాబా అన్నారు.సాయిబాబాపై మోపిన ఆరోపణలకు బహిరంగ చర్చా వేదికను భట్టిప్రోలు లో ఏర్పాటు చేస్తా! ఆరోపణలు నిరూపించగలననే సత్తా ధైర్యం ఉంటే ఆధారాలతో రండి.ఆగస్టు మూడవ తేదీ రథం సెంటర్లో ఉదయం గం.11 గంటలకు చర్చా వేదిక ఏర్పాటు చేస్తానని, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలతో సిద్ధంగా ఉంటా!మీరు మీ కార్యకర్తలతో చర్చకు రండి.నాపై ఆరోపణలు మీరు రుజువు చేయగలిగితే, అదే వేదికపై నేను ఉరి వేసుకోవటానికి సిద్ధమని,అలా నిరూపించలేకపోతే మీరేం చేయగలరో చెప్పి చర్చా వేదిక రావలసిందిగా సాయిబాబా సవాల్ విసిరారు.నీ వృత్తి-అవినీతి, పిడుగురాళ్లలో చేసిన నీ భూదందా అందరికీ తెలుసని,నీ ప్రవృత్తి ప్రజలను రెచ్చగొట్టడం, కులాల మధ్య గొడవలు పెట్టడం ప్రజలకు తెలిసిందేనని సాయిబాబా అన్నారు.ఆగస్టు మూడవ తేదీన చర్చకు వచ్చేందుకు దమ్ముందా,మరి చర్చకు సిద్ధమేనా! చెప్పాలని సాయిబాబా పేర్కొన్నారు.మూడు సార్లు సీఎం గా చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును,మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఒకసారి మంత్రిగా చేసిన ఆనందబాబులను విమర్శించే స్థాయి నీకు ఉందా అంటూ వెటకారంగా మాట్లాడారు . కూటమి ప్రభుత్వం వచ్చి 55 రోజులు కాలేదు,ఇప్పుడే పథకాలు ఇవ్వటం లేదని గగ్గోలు పెడుతున్న మీరు రూ 3వేల పెన్షన్ను రూ 4వేలు చేసిన ఘనత చంద్రబాబుదేనని గుర్తించాలన్నారు. రూ 13 లక్షల కోట్లు అప్పు చేసి దిగిపోయిన జగన్మోహన్ రెడ్డి నేడు అసెంబ్లీకి రాకుండా మొఖం చాటు వేస్తున్నాడన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన ఘనత చంద్రబాబుద న్నారు.మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు,ఉచిత ఇసుక ఇచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.గత ప్రభుత్వంలో మీరు చేసిన అక్రమాలపై శ్వేత పత్రాలు విడుదల చేస్తుంటే మీ పార్టీ నాయకులకు అసెంబ్లీలో కూర్చోవడానికి కూడా దమ్ము లేకుండా పోయింద న్నారు. 151 సీట్లు గాను 11 సీట్లకు ప్రజలు పరిమితం చేస్తే నిబంధనలకు విరుద్ధంగా మీకు ప్రతిపక్ష హోదా కావాలా?కూటమి ప్రభుత్వం ఏర్పడిన 55 రోజుల సమయంలో రాష్ట్రంలో 36 మంది వైసీపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారని మీరు ఆరోపిస్తున్న నేపథ్యంలో వినుకొండ రషీద్ ఒక్కరినే పరామర్శ చేసి,మిగిలిన వారిని ఎందుకు పరామర్శించలేదని సాయిబాబా ప్రశ్నించారు?దీనికి సమాధానం చెప్పగలవా అశోక బాబు? దుర్మార్గాలు అక్రమాలు, దోపిడీలు, భూదం దాలు రాష్ట్రవ్యాప్తంగా మీ ప్రభుత్వంలో జరిగిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని,మీ పార్టీని రాష్ట్ర ప్రజలు మర్చిపోయే పరిస్థితి త్వరలో ఉందని, .మీ ప్రభుత్వ హయాంలోనే మా కుటుంబ సభ్యులపై దాడి చేయించిన సంస్కృతి మీది కాదా? ఎవరు దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారో తెలుసుకోవాలి. నీ ఉనికి కాపాడు కోవడానికి ఎదుటివారిపై పనికిమాలిన విమర్శలు చేస్తే,మిమ్మల్ని మీ పార్టీని బంగాళాఖాతంలో కలప´టానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుర్తిస్తే మంచిది.మా నాయకుడు అవినీతిని దౌర్జన్యాలను ప్రేరేపించరు, వాటికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ నాయకులే,వైసీపీ ప్రభుత్వం హయాంలో పంచాయితీలో 8 మంది టిడిపి సానుభూతిపరులను,ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించిన చరిత్ర మీది. యానిమేటర్లను తొలగించామని మీరు చెప్పేది అంతా బూటకం,ఉపాధి హామీ పథకంలో మీ ప్రభుత్వ హయాంలో రూ 60 లక్షల దోపిడీ జరిగిన మాట అవాస్తవమా! భట్టిప్రోలు గ్రామ పంచాయతీలో రెండు కోట్ల రూపాయల దోపిడీ జరిగిన మాట వాస్తవం కాదా అని సాయిబాబా సూటిగా ప్రశ్నించారు.మరో మారు గుర్తు చేస్తున్నా అశోక్ బాబు,ఏది ఏమైనా నాపై నిందారోపణలు చేశారు కాబట్టి ఆగస్టు మూడవ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రథం సెంటర్లో చర్చకు నేను సిద్ధం!మీరు చర్చకు సిద్ధమా! అని సాయిబాబా సవాల్ విసిరారు.ఈ సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోయిన వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలోని ప్రధాన వీధులలో ఫుట్ పాత్ ల పై బంకులు తొలగించిన కారణంగా ఉపాధి కోల్పోయిన వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని సిఐటియు జిల్లా నాయకులు పీసీ కేశవరావు డిమాండ్ చేశారు. ఉపాధి కోల్పోయిన వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలంటూ సోమవారం కనిగిరి పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో కలిసి నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాల యం వద్ద నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టాన్ని అమలు చేయాల్సిన మీరే చట్టాన్ని ఉల్లంఘించడం ఏమిటని సిఐటియు నాయకులు ఆర్డీవోను ప్రశ్నించి వీధి వ్యాపారులకు న్యాయం చేయాలని పట్టు పట్టారు. దీంతో అధికారులకు సిఐటియు నాయకులు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వీధి వ్యాపారుల చట్టం ప్రకారం కాకుండా ఉపాధి కోల్పోయేలా బంకులు తొలగించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోయిన వీధి వ్యాపారులను సర్వే ద్వారా గుర్తించి ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్కే బషీర, లక్ష్మి ప్రసన్న, నరేంద్ర, ఏడుకొం డలు, వీధి వ్యాపారుల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడపరాదు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్ : కనిగిరి టు కంభం రోడ్డులో హనుమంతుడిపాడు ఎస్సై పులి శివ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాకపోకలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వలన ప్రమాదాలు జరుగుతు న్నాయని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపటం మంచిదని అన్నారు. ఆటో డ్రైవర్లు ఎక్కువమంది ప్రయాణికులతో సెల్ ఫోన్ మాట్లాడు తూ డ్రైవింగ్ చేయడం వలన ప్రమా దాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి: ఎస్ఐ



కొమరోలు, మేజర్‌న్యూస్ : సైబర్ నేరాలతో ఎక్కువ మంది సామాన్య ప్రజలు మోసపోతున్నారని అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై మధుసూదన్ రావు సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. సైబర్ నేరగాళ్లు ఓటిపి మోసాలతో పాటు, బంపర్ డ్రా గెలుచుకున్నారని, బహుమతులు గెలుచుకున్నారని, కోన్ బనేగా కరోడ్పతి 25 లక్షలు గెలుచుకున్నారని, ఇలా వాట్సాప్ ద్వారా మెసేజ్ పంపించి మోసగిస్తున్నారన్నారు. వారి పట్ల సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడినట్లయితే వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినట్లయితే వెంటనే నమోదు చేసుకొని 24 గంటల్లోపు ఫిర్యాదు చేసినట్లయితే పోగొట్టుకున్న నగదును కోల్పోకుండా, ఆన్లైన్లో నిలుపుదల చేసి తిరిగి నగదు వచ్చేలా చర్యలు తీసుకుంటారని, కావున మండల ప్రజలు జాగ్రత్త వహించి సైబర్ నేరగాల పట్ల మోసపోకుండా ఉండేలా అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.

## గణితశాస్త్ర ఉపాధ్యాయుడుని కొనసాగించాలి



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న గణితశాస్త్ర ఉపాధ్యాయుడును తొలగించకుండా కొనసాగించాలని ఎపిటీఎఫ్ నాయకులు విద్యాశాఖ అధికారులను కోరారు. సోమవారం మార్కాపురం డిప్యూటీ డిఇఓ కార్యాలయానికి వెళ్లి సమస్యను వివరించి డిప్యూటీ డిఇఓ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో పి.ఏడుకొండలు అనే గణితశాస్త్ర ఉపాధ్యాయుడను మరొక పాఠశాలకు కేటాయించారని ఆయన సర్ ప్లస్ కారని ఇంగ్లీష్ మేథాడాలజీ లేదని ఇవన్నీ పరిశీలించి ఆయనను కోవిలంపాడు పాఠశాలలో కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎపిటీఎఫ్ నాయకులు అన్నారు. మార్కాపురం డిప్యూటీ డిఇఓ కార్యాలయానికి వెళ్ళినవారిలో ఎపిటీఎఫ్ నాయకులు తోటశ్రీనివాసులు, జె.యస్.ఆనందబాబు, షేక్ నాయబ్ రసూల్, జి.రామకృష్ణ, షేక్ అహ్మద్ ఉన్నారు.

## ఘనంగా శుభ తిథి సహపంక్తి భోజనం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్:మండలంలోని ఎగువ వై.చెర్లోపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శిక్ష సప్తహ్, శుభదిన్ భోజన్ కార్యక్రమానికి తమ తండ్రి స్వర్గీయ బట్టు నారాయణరెడ్డి జ్ఞాపకార్థం బట్టు విద్యాసంస్థల అధినేతలు బట్టు రమణారెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి మంచి రుచికరమైన భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. పాఠశాల సిబ్బంది శాలువాలతో పూలమాలలతో బట్టు విద్యాసంస్థల అధినేతలు బట్టు సుధాకర్ రెడ్డి, బట్టు రమణారెడ్డిలను శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, బట్టు రమణారెడ్డి. విద్యార్థినీ విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు ఆంజనేయులు, నాయక్, వై.చెర్లపల్లి గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**అసనాబాద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో...**



మండలంలోని అసనాబాద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం శుభదినం భోజన్ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి ఒంగోలు ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, విద్యార్థులందరికీ అరటి పండ్లు పెరుగు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణమ్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దాతలుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆయనకు సమాజానికి ఎన్నో సేవలందిస్తున్న వ్యక్తి అని ఆయన పాఠశాలకు దూర ప్రాంతంలో ఉన్నప్పటికీ ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా దాతగా ముందుకు వచ్చి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించినందుకు ఆయనకు ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి శస్త్ర చికిత్సలకు తరలింపు



కనిగిరి, మేజర్‌న్యూస్: జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.కంటి ఆపరేషన్‌కు ఎంపికైన వారిలో మొదటి విడతగా 103మందిని రెండు ప్రత్యేక వాహనాలలో స్థానిక అమరావతి గ్రౌండ్ నుండి గుంటూరు శంకరకంటి ఆసుపత్రికి సోమవారం తరలించారు.

## డిగ్రీ కళాశాలలో అతిథి ఆధ్యాపకుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బికామ్‌లో కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టు బోధించుటకు అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.ఉషారాణి ఒక ప్రకటనలో తెలియజేశారు. అభ్యర్థులు ఎమ్మెస్సి (కంప్యూటర్ అప్లికేషన్స్) లేదా ఎంసీఏ కోర్సులలో 55శాతం మార్పులు కలిగి ఉండాలి. నెట్, సెట్, లేదా పీహెచ్డీ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన వారు ఈనెల 31వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా హాజరు కావాలన్నారు. సబ్జెక్టు ఎక్స్పర్ట్ ముందు 20 నిమిషాలకు తగ్గకుండా ఇంగ్లీష్ మీడియంలో వీడియో డెమో ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎంఈఓ-2 సుధాకర్‌రావు





అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండల విద్యాశాఖ అధికారి 2 సుధాకరరావు అన్నారు.స్థానిక మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల(సత్రంబడి)నందు శిక్షా సప్తహ 2020 కార్యక్రమంలో భాగంగా శుభ దిన్ భోజన్ సామాజిక దినోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇట్టా రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి బూదాటి సుధాకరరావు, 12 వార్డు కౌన్సిలర్ అత్తులూరి రమేష్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సిరివెళ్ల కాశీ లక్ష్మీ, పాఠశాల పూర్వ విద్యార్థులు చామర్తి మల్లికార్జున్, బచ్చల వాసు, మస్తాన్ విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారి బుదాటి సుధాకర్ మాట్లాడుతూ ఎన్.ఈ.పి.2020 నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గత వారం రోజులుగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దానిలో భాగంగా శుభదిన్ సామూహిక భోజన కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అడిగిన వెంటనే సహకరించినటువంటి 12వ వార్డు కౌన్సిలర్లు రమేష్‌కు అభినందనలు తెలియజేశారు. అదే విధంగా పాఠశాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి కౌన్సిలర్ అత్తులూరి రమేష్ కృషి చేయాలని పాఠశాలలో విద్యార్థులు చేరుటకు పూర్వ విద్యార్థులందరూ కృషి చేసి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి సామాజికంగా తమవంతు కృషి చేయాలని అందరిని కోరారు. అనంతరం కౌన్సిలర్ అత్తులూరి రమేష్ మాట్లాడుతూ పాఠశాలలో శుభదిన్ భోజనాల దినోత్సవంలో పాల్గొనడం ఈ కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందించినందుకు ఎంతో ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధికి స్థానిక విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.వేదవతి, జి కొండమ్మ, జగన్నాథం బాబురావు , ఎం.ధనలక్ష్మి, వి.జయ కుమారి,పి స్వర్ణలత, సి.ఆర్పీలు పుణ్యవతి, రమేష్,రామకృష్ణ, శంకరరావు, గురవయ్య, ఐ.ఈ. ఆర్టీలు కొంగల శ్రీను,యోనా ఉన్నారు.

## పేర్నమిట్టలో ఘనంగా తిథి భోజన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: జాతీయ విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్షా సప్తహలో భాగంగా చివరి రోజైనా సోమవారం తిథి భోజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేర్నమిట్టలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.పార్వతి శాంతి అధ్యక్షత వహించి అనంతరం మాట్లాడుతూ సమాజంలో వ్యక్తులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని అదే ఈరోజు లక్ష్యమని చెప్పారు. తిథిభోజన్‌లో భాగంగా కరిచేటి శ్రీనివాసరావు పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మా వంతు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని తెలియజేశారు. వాసేపల్లి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పాఠశాల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్, బత్తుల శ్రీనివాసరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, మట్టికుంట చిరంజీవి, కందుకూరి మల్లికార్జున, గంగిశెట్టి రామయ్య, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొంటున్నారు.

# వైసిపి నాయకుడు ఎడ్ల మల్లయ్య ముఠాను అరెస్టు చేయండి

**జిల్లా ఏఎస్పీకి దళిత గిరిజన మహిళలు**




ఒంగోలు,మేజర్‌న్యూస్: తాళ్లూరు మండలం చింతలపాలెంలో తరతరాలుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని ఆక్రమించాలనే కుట్రతో, చేలో ఉన్న సజ్జ పంటను ధ్వంసం చేసి, కులం పేరుతో తిట్టిన వైసీపీ నాయకుడు ఎడ్ల మల్లయ్య ముఠాను అరెస్టు చేయాలని దళిత గిరిజన మహిళలు జిల్లా ఏఎస్పీకి ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌కు చింతలపాలెం గ్రామానికి చెందిన ఇట్ట రూతమ్మ, బూదాల ఏసమ్మ, వేము నాగమ్మలు వచ్చారు. గ్రీవెన్స్ లో ఉన్న ఏఎస్పీని కలిసి ఆయనకు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. 2021లోనే గ్రామంలోని కొందరు భూములు ఉన్న రైతుల కన్ను తమ భూమి మీద పడిందని, తమను భూమి నుంచి వెళ్ళగొట్టేందుకు తమపై దాడి చేశారన్నారు. ఈ ఘటనపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయిందని, అప్పటినుంచి ఆ దాడి కేసులో నిందితులు తమ భూమి వైపు రాలేదన్నారు. 23వ తేదీ ఎస్పైకి ఫిర్యాదు చేసామని, ఇంతవరకు పోలీస్ కేసు నమోదు చేయలేదన్నారు. స్పందించిన ఏఎస్పి దర్శి సిఐకి ఫోన్ చేసి మాట్లాడారు.

విచారణ జరిపి కేసు నమోదు చేయించాలని ఏఎస్పి ఆదేశించారు. ఏఎస్పీ ని కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, ఇట్టా కోటేశ్వరరావు ఉన్నారు.

## అట్రాసిటీ కేసుపై విచారణ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్:
మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో నమోదైన ఎస్‌సిఎస్‌టి అట్రాసిటీ కేసుపై సోమవారం ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ డిఎస్‌పి కీషోర్ బాబు పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. వివ రాల మేరకు సర్పంచ్ దేవరకొండ జయమ్మ కార్య దర్శి హరిబాబు పనితీరు సక్రమంగా లేదని చేసిన పనులకు బిల్లులు ఎందుకు చేయడంలేదని ప్రశ్నించినందుకు నన్ను కులంపేరుతో దూషించడం తోపాటు అసభ్యకరంగా ప్రవర్తించారని, అదే విధంగా కార్య దర్శికి మద్దతూ తెలుపుతూ 14వ వార్డు మెంబరు కనగాల శ్రీనివాసరావు తనపై అసత్యకరంగా ప్రవర్తించారని వారిఇరువురిపై ఎస్‌సిఎస్‌టి కేసు నమోదు చేయాలని సర్పంచ్ జయమ్మ పిర్యాదు చేయడంతో ఆమేరకు డిఎస్‌పి విచారణ చేపట్టారు. సాక్షులను గ్రామస్తులను విచారించారు. వారుచెప్పిన వివరాలను నమోదు చేసారు ఆవివరాలమేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని దండి ఎస్‌పి తెలిపారు.

## సహాయ వ్యవసాయ సంచాలకులుగా విజయబాబు



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులుగా ఆర్ విజయ్ బాబు ఇన్చార్జిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఏ డి ఏ మాతృ శాఖకు బదిలీ కాగా ఇన్చార్జిగా విజయ్ బాబుకు బాధ్యతలు అప్పగించారు ఈ సందర్భంగా ఏడీఏ విజయ్ బాబు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో వ్యవసాయ సహాయకులు రైతులకు అందుబాటులో ఉన్నారని ప్రతి రైతు వారి సేవలను ఉపయోగించుకుని అధిక దిగుబడి రావడానికి సలహాలను తీసుకోవాలని కోరారు సిబ్బంది ప్రతి ఒక్కరు రైతులకు అందుబాటులో ఉండాలని వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

## ఘనంగా సినారె జయంతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని సోమవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథపాలకుడు జి.రామాంజి నాయక్, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య ఆధ్వర్యంలో ప్రముఖ తెలుగు సాహితీవేత్త, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా.సింగిరెడ్డి నారాయణరెడ్డి 93వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా తేలుకుట్ల మల్లారెడ్డి రిటైడ్ ఉపాధ్యాయులు పాల్గొని వారు మాట్లాడుతూ విద్వత్కవి వరేణ్యుడు, మహావక్త, నిత్యసభావ్రతులు, ఆణిముత్యాలవంటి పలు పాటలనందించిన సినీగేయ కవి, సమతావాది, మానవతావాది, హాస్యరసకవితాచక్రవర్తి, నిత్యకవితాతపస్వి, నిత్యచైతన్యశీలి, తెలుగుగజల్లు, ప్రపంచపదుల సృష్టికర్త అని తెలిపారు. ప్రఖ్యాత జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మశ్రీ, పద్మభూషణ్ డా.సింగిరెడ్డినారాయణరెడ్డి (సినారె) సాహిత్య సేవలను కొనియాడారు. నీలం అఖిల్, మక్కెన హనుమంతరావు, బాషా, ఎన్.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎబిఎం స్థలంలో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎబిఎం హైస్కూల్ పరిసర ప్రాంతాల్లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ సభ్యులు సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను సోమవారం కలిసి ఫిర్యాదు చేశారు. ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వు లను నేటికీ అమలు చేయకుండా అధికారులు ఇంకా నిర్లక్ష్యం వహిస్తున్నారని, కోర్టు వివాదంలో ఉన్న ఎబిఎం స్థలంలో మార్కాపురం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీస ర్ అక్రమంగా ప్లాన్ అప్రూవల్స్ ఇస్తున్నా రని, ఆక్ర మణదారులతో లాలూచి పడి నిర్మాణాలకు అక్రమంగా అనుమతులివ్వడం కోర్టు ఉత్తర్వులు ఉల్లం ఘించ డమేనని కోర్టు ధిక్కరణ క్రింద మార్కాపురం ముని సిప ల్ టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను కోరారు. రెవ.విజయ భాస్కర్ రావు, రెవ.జెడ్డా పీటర్, బూదాల ప్రేమ్ కుమార్, సంద్రపాటి జాన్ తదితరులు సబ్ కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## బీజేపీ రాష్ట్ర నేతను కలసిన అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలా ఆనంద్‌ని కాళహస్తిలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షసప్తాహ్





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ నూతన విద్యా బోధన పాలసీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్ష సప్తహ్ అనే కార్యక్రమం శుభభోజన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ క్రమంలో గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎక్కడైతే ఎక్కువ మంది ఉండి ఉపాధ్యాయ సిబ్బంది ఎక్కడైతే తక్కువ ఉన్నారో అలాంటి పాఠశాలలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో ఉపాధ్యాయ సిబ్బందిని నియమించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ చూపిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 'శుభ బోజన్' కార్యక్రమానికి జనసేన మండల కన్వీనర్ కేతి మురళి భోజన సదుపాయం కల్పించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్ష సప్తహ్ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్, మండల జనసేన, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, కేతి మురళి, సీనియర్ నాయకులు బట్టి సుధాకర్ రెడ్డి చంటి, ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, సునాగేంద్రబాబు, కొప్పుల సుబ్బారెడ్డి, మాజీ జడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, మైనార్టీ జిల్లా నాయకులు షేక్ మహబూబ్ బాషా, కమ్మ వెంకటేశ్వర్లు, పండు, తంగిరాల చెన్నారెడ్డి, కేతి మురళి, యమ దాసయ్య, పండు, షేక్ మంజూర్, అంబటి వీరారెడ్డి, ఎస్కే బాషా, ఇస్మాయిల్, షేక్ డీకే రఫీ, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్వయంగా భోజనంను గూడూరి ఎరిక్షన్ బాబు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 1,2 సచివాలయాలను పాత ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలోకి మార్చాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని ఒకటవ సచివాలయం రెండవ సచివాలయం గణేష్ నగర్‌లోని బిఐఓ బ్యాంకుపై మూడో అంతస్తుపై ఉండడంతో ఆ సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలు ప్రభుత్వ సేవల కోసం సచివాలయం దగ్గరికి పోవాలంటే వృద్ధులు, వికలాంగులు సీనియర్ సిటిజన్స్ ఇబ్బందులు పడుతున్నారని ఆ రెండు సచివాలయాలను గిద్దలూరు పాత ఎమ్మార్వో కార్యాల యంలోకి మార్చాలని ప్రజాసంఘాల నాయకులు టి.ఆవుల య్య, డి.థామస్, బి.నరసింహులు, గిద్దలూరు నగర పంచా యతీ కమిషనర్‌కి వినత ఇవ్వడం జరిగింది. పెద్ద మార్కెట్ వెనుక ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోకి మరో సచివాలయాన్ని మార్చవచ్చని ఈ మూడు ప్రాంతాలలో సచివాలయాలు పెడితే ప్రభుత్వానికి ఆదాయం మార్గం ఉంటుందని హత్య లు కట్టకుండా ప్రభుత్వ భవనాలల్లో సచివాలయాలు నడు పుకోవచ్చు అని అన్నారు. ఈ అంశంపై గిద్దలూరు నగర పం చాయతీ అధికారులు రెవిన్యూ అధికారులు సమన్వ యం చేసుకొని సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని కోరా రు. ఈ అంశంపై కమిషనర్ స్పందిస్తూ సమస్యను సానుకూ లంగా పరిష్కరిస్తే సాధ్యసాధ్యాలను పరిష్కారం చేస్తామని అన్నారు.

## మీకోసంకు 3 అర్జీలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమంలో సంతనూతలపాడు ఇన్చార్జి తహసిల్దార్ ఎస్.శ్రీనివాస రావుకు వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుండి మూడు అర్జీలు దాఖలు అయ్యాయి. ఇళ్ల స్థలమునకు ఒకటి, అసైన్మెంట్ భూమి క్రమబద్ధీకరణకు మరొక దరఖాస్తు పట్టాదారు పాస్ పుస్తకానికి ఇంకొక దరఖాస్తు లభించాయి. ఎంపీడీవో ఎం.శ్రీహరి, ఏపీవో వాసంతి, వెలుగు సిసి లక్ష్మి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి ఈ స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫిజియోథెరపీ వైద్య పరీక్షలు విధిగా చేయించాలి

### - ఎంఈఓ రాజశేఖర్ రెడ్డి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం భవిత విద్యా కేంద్రం నందు ఆ పాఠశాల విద్యార్థులకు ఫిజియోథెరఫీ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి టీ రాజశేఖర్ రెడ్డి సోమవారం సందర్శించారు. ప్రతివారం జరిగే ఈ ఫిజియోథెరపీ క్యాంపుకు మండలంలోని దివ్యాంగులందరూ హాజరై వారికి సంబంధించిన ఆరోగ్య కార్యక్రమాల మీద ఫిజియోథెరపీ వలన దివ్యాంగ విద్యార్థులకు అవసరం తెలుసుకొని పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థుల్లో మార్పు వస్తుందని దీంతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని మండల విద్యాశాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఫిజియోథెరపీ వైద్యాధికారి వి.అంకారావు వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు తెలియచేశారు. దివ్యాంగవిద్యా ర్థులు క్రమం తప్పకుండా ఇంటి వద్దనే చేయవలసిన వ్యాయామ పద్ధతులను విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు. ఐ.ఆర్.టి.లు బాల విజయ హుసేన్, విద్యార్థులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ ద్రోహి మోడీ

- బడ్జెట్ కేటాయింపుల్లో రైతాంగానికి, వ్యవసాయ కార్మికులకు, కార్మికులకు తీరని ద్రోహం
- రైతుల కష్టాన్ని కార్పోరేట్లకు దోచిపెట్టడమే లక్ష్యంగా బిజెపి పాలన
- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి, రైతాంగానికి, వ్యవసాయ కార్మికులకు, కార్మికులకు కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ రంగారావు ధ్వజమెత్తారు. ఒంగోలు కలెక్టర్ ఎదుట సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కార్మిక సంఘాల నాయకులు పివిఆర్ చౌదరి, జీవి కొండారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, భీమవరపు సుబ్బారావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. కార్యక్రమంలో చుండూరి రంగారావు మాట్లాడుతూ 2024-25 కేంద్ర బడ్జెట్లో 9 అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నారు. తొమ్మిదిలో కూడా వ్యవసాయరంగం మొదటిది అన్నారు. అయితే అందుకు అనుగుణంగా కేటాయింపులు మాత్రం జరగలేదన్నారు. వ్యవసాయానికి రెట్టింపు ఆదాయం అన్న మోడీ హామీకి తూట్లు పొడిచేలా కేటాయింపులు ఉన్నాయన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు సమగ్ర పంటల ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధర ప్రకటించవలసి ఉంటుందన్నారు. అయితే గత నెలలో మద్దతు ధర ప్రకటించిన పంటలు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల ధరల కన్నా 28 నుండి 35 శాతం వరకు తక్కువగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని బట్టి రైతాంగానికి ఎలా పెద్దపీట వేశారో మోడీ చెప్పాలని నిలదీశారు. ఇది దివాలా కోరు ప్రభుత్వం అని విమర్శించారు. ఇది సబ్సిడీల కోత ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ఎరువులకు 2022- 23 ఆర్థిక సంవత్సరంలో సబ్సిడీ నిమిత్తం రూ. రెండు లక్షల 51 వేల 340 కోట్లు కేటాయిస్తే, 2023 -24 ఆర్థిక సంవత్సరంలో రూ. ఒక లక్ష 95వేల 421 కోట్లు కేటాయించారు. అలాగే 2024 -25 ఆర్థిక సంవత్సరంలో రూ. 1 లక్ష 64 వేల 561 కోట్లు కేటాయించారని అన్నారు. మొత్తం మీద ఎరువుల సబ్సిడీకి కేటాయించిన నిధులు రూ. 90 వేల కోట్లకు పైగా కోత పెట్టారన్నారు. అలాగే ఆహార సబ్సిడీలో రూ. 61 వేలకోట్లు కోత విధించారు అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌదరి, జీవి కొండారెడ్డి మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న 44హక్కులను, చట్టాలను 4 లేబర్ కోడ్ లు గా కేంద్ర ప్రభుత్వం మార్చింది అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, భీమవరపు సుబ్బారావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు, గ్రామీణ ప్రాంత పేదలకు జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం దిశగా కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు, గంటెనపల్లి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు ఉప్పుటూరు ప్రకాష్ రావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు వి.బాలకోటయ్య, వేజెండ్ల శివరాం, ఆవుల సుబ్రహ్మణ్యం, పిఓడబ్ల్యు పద్మ, పి.సుబ్బారావు, పాటిబండ్ల సిద్దయ్య, కాట్రగడ్డ వెంకటకృష్ణ, మండవ శ్రీనివాసరావు, అయ్యప్ప రెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, పల్లా హనుమంతరావు, జి రమేష్, సుల్తాన్ బాషా, సిరి నారాయణ, సిరిమామిళ్ల ఆదినారాయణ, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రింది స్థాయి వారిని చులకనగా చూడొద్దు: ఏ ఎన్ ఎం లు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: చాట్ యాప్ గ్రూప్ లో ఒక మండల అధికారి ఏఎన్ఎం లను ఉద్దేశించి మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్ల పంపిణీ విధానంలో సూచనలు వారి క్రింది సిబ్బందికి తెలియజేయచు, ఏఎన్ఎం ల యొక్క జాబ్ చాట్ ను కించపరిచే విధంగా ఏఎన్ఎం ల యొక్క మనోభావాలు దెబ్బతినే విధంగా నాటకాలు వేయవద్దు అనే అనుచిత వ్యాఖ్యలు చేసియున్నారు. సదరు విషయమై బాపట్ల నియోజకవర్గం ఏఎన్ఎం లు అందరూ కలిసి వారికి జరిగిన అవమానములు గురించి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ బాపట్ల వారికి వినతి పత్రమును సోమవారం ఎన్జీవో హోమ్ లో అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. పైన జరిగిన విషయమును గురించి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ బాపట్ల వారు ఏఎన్ఎం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు పి. సంధ్యారాణి, సి హెచ్ సునీత, ఎం. విజయలక్ష్మి, జె. జయ శ్రీ, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సభ్యులు పి. నాగేశ్వరరావు అధ్యక్షులు, సెక్రటరీ. జి. ఇస్సాకు, ట్రెజరర్. పి యు వి.సుబ్బరాయుడు,వైస్ ప్రెసిడెంట్ బి. ప్రసాదరావు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తి మృతి



ముండ్లమూరు, మేజర్ న్యూస్: మండలంలోని పోలవరం క్రాస్ రోడ్డు సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయ పడిన వ్యక్తి మృతి చెందాడు. దర్శి అద్దంకి రోడ్డులోని పోలవరం క్రాస్ రోడ్ వద్ద జరిగిన పాల ట్యాంకర్ మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలై గుంటూరులో చికిత్స పొందుతున్న ఎస్.కె ఖాజావలి సోమవారం మృతి చెందాడు. ముండ్లమూరు గ్రామానికి చెందిన ఎస్.కె ఖాజావలి (62) ముండ్లమూరు నుండి అద్దంకి వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. ఆయన గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. ఖాజావలి మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సంఘటనపై ఎస్సై నాగమల్లేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని యాచకుడు మృతి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : మండలం సూరారెడ్డి పాలెం వల్లూరు మధ్య జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని యాచకుడు మరణించారు. ఒంగోలు వైపు వెళ్లే గుర్తు తెలియని వాహనం యాచకుడికి తీవ్ర గాయాల పాలై ఒంగోలులోని రిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. దీనికి సంబంధించి సిసి ఫుటేజ్ పరిశీలించి వాహనాన్ని గుర్తించి కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

దర్శి, మేజర్‌న్యూస్ : పీఎం శుభదినం భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు. దర్శి పట్టణంలోని గాంధీ నగర్‌లో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాల నందు విద్యార్థులకు పండ్లు స్వీట్లలను తిండి అద్విక రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అల్లు రమణారెడ్డి, ఉపాధ్యాయులు,స్కూలు ఆయా, అంగన్వాడి టీచర్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఘనంగా సామాజిక భాగస్వామ్య దినోత్సవం



కంభం, మేజర్‌న్యూస్ : శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా 7వ రోజు స్థానిక పార్కు వీధి, నెహ్రూ నగర్‌లోని పాఠశాలల్లో శుభతిథి సామాజిక భాగస్వామ్య దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పార్క్ వీధి పాఠశాలలో ఏర్పాటు చేసిన గాన కచేరీలో న్యూ లైట్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ డిజేబుల్డ్ సంస్థకు చెందిన కృష్ణవేణి, నాగరాజు పాడిన పాటలు అందరినీ ఆలోచింపజేసేశాయి. దాత, ప్రధానోపాధ్యాయుడు రసూల్ బేగ్, ఆయన మనుమరాలు జన్మదినం సందర్భంగా భోజన ఏర్పాట్లు చేయగా, ఎన్ఎన్ పాఠశాలలో ఉపాధ్యాయుడు గోపిశెట్టి శ్రీనివాసులు స్వీట్లు పంపిణీ చేశారు.ఇతర ఉపాద్యాయులు ఫ్రూట్స్, బట్టర్ మిల్క్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారిణి కె. శర్వాణి హాజరై కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం దివ్యాంగ గాయకుడు నాగరాజు, కృష్ణవేణిలను శాలువాతో సన్మానించి నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు రసూల్ బేగ్, వి.బాల లింగయ్య, సిఆర్పీ. మురళీమోహన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ చిన్ని పద్మావతి, పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యడవల్లి ప్రభుత్వ పాఠశాలలో శిక్షసప్తాహ్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవెల్లి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మొద్దు నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో అంతర్జాతీయ నూతన విద్యా బోధన పాలసీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్ష సప్తహ్ అనే కార్యక్రమం, శుభభోజన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్ద దోర్నాల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డిని యడవల్లి పాఠశాల హెడ్మాస్టర్, సిబ్బంది శాలువాతో ఘన సన్మానం చేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు పూల వర్షం కురిపిస్తూ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏరువా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధ ఆశ్రమంలో అన్నదానం



దర్శి, మేజర్‌న్యూస్ : శ్రీ సాయిబాబా వృద్ధ ఆశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దర్శి టీచర్స్ కాలనీకి చెందిన బాదం పెద్ద రమణారెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా దర్శి కురిచేడు రోడ్డులోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంను వారి కుటుంబ సభ్యులు బాదం వెంకట సుబ్బమ్మ, మేడగం తిరపతి కుమారి, బాదం శ్రీనివాసరెడ్డి, మేడం కృష్ణారెడ్డి, బాదం నాగ వెంకట సుకన్య, నందు, చరిత, చరణ్, నిర్వాహకులు పాల్గొన్నారు.

## సుంకేసుల జడ్.పి.హెచ్. హైస్కూల్‌లో శిక్ష సప్తాహ్

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలం సుంకేసుల గ్రామంలో సోమవారం జడ్.పి.హెచ్ హైస్కూల్ మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్కూల్‌లో శిక్ష సప్తాహ్ కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకేసుల టీడీపీ మాజీ సర్పంచ్, నియోజకవర్గ తెలుగు రైతు సంఘం ఉపాధ్యక్షులు అనుముల ప్రసాద్ ఆధ్వర్యంలో శుభదిన్ భోజనం సందర్భంగా 450 మంది విద్యార్థులకు 500 అరటిపండ్లు పంపిణి చేశారు. మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత చదువులకు ఎదగాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రు లకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్ హైస్కూల్ హెడ్ మాస్టర్ పంగులూరి క్రిష్ణ ప్రసాద్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హైస్కూల్ హెడ్మాస్టర్ దివ్య జ్యోతి, పాఠశాల ఉపధ్యాయులు, నియోజకవర్గ తెలుగు రైతు సంఘం ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్, మాజీ సర్పంచ్ మర్రిపూడి నడిపి కాశయ్య, మండల యూత్ అధ్యక్షుడు పాముల పోలురాజు, టిడిపి మండల ఉపా ధ్యక్షులు సిరివెళ్ల కాశీరావు తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దపాటి కిష్టయ్య, ముద్దపాటి రమణ య్య, పర్సినేని బాల వెంకటేశ్వర్లు, జూపల్లి చిన్నబ్బి, మద్దూరి నారాయణ, సజ్జలదిన్నె వెంకటేశ్వర్లు, ఏరువా వెంకటేశ్వర్లు, దూదేకుల పెద్ద కాశయ్య, దూదేకుల చిన్న కాశయ్య, దార్ల వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మినీ వ్యాను ఢీ కొట్టిన సంఘటనలో యువకుడు మృతి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పి. గుడిపాడు గ్రామానికి చెందిన సదరు విద్యార్థి చిడిపూడి రాకేష్ రెడ్డి (19) అనే యువకుడు ఈ ప్రమాదంలో మృతి చెందాడు. మోటర్ సైకిల్ పై పయనిస్తున్న విద్యార్థి రాకేష్ రెడ్డి తల్లి శ్రీదేవి పెద్దమ్మ వెంకట లక్ష్మిలు ప్రమాదంలో గాయపడ్డారు. వీరు తమ స్వగ్రామైన గుడిపాడు గ్రామం నుండి బండ్లమూడి గ్రామానికి మోటార్ సైకిల్ పై వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా గుడిపాడు డొంక సమీపాన గల టపా చెట్టు వద్ద ఈ ప్రమాదం సంభవించినది. మినీ వ్యాను ఒంగోలు నుండి చీమకుర్తి వైపు వెళ్తూ ఉండగా ఈ ప్రమాదం సంభవించినది. మోటార్ సైకిల్ లిస్టును మినీ వ్యాన్ ఢీ కొట్టినది. మొదట తీవ్ర గాయాలైన రాకేష్ రెడ్డి ని చికిత్స నిమిత్తం ఒంగోల్ హాస్పిటల్ కు వాహనం ద్వారా వెళుతుండగా మార్గంలోనే మృతి చెందారని వైద్యులు ధ్రువీకరించారు. గాయాలకు గురైన శ్రీదేవి వెంకటలక్ష్మిలు ఒంగోలు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. సంతనూతలపాడు హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ భాస్కర్ రావు దీనిపై కేసు నమోదు చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల నేపథ్యంలో నేడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఏఈ జిలాని తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో నుచ్చుపొద, దుబగుంట, తూర్పు కట్టకింద పల్లి గ్రామ సచివాలయ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**- చందోలు ఎస్ఐ అనిల్ కుమార్**



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని చందోలు ఎస్ఐ అనిల్ కుమార్ సూచించారు.ఈ మేరకు సోమవారం మండలంలోని రెడ్డిపాలెం హైవే టోల్ ప్లాజా వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.అలాగే వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పుడు తమ వెంట ఉంచుకోవాలని వాహనదా రులకు ఎస్ఐ సూచించారు.ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.